ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 22, అక్టోబర్ 2022 16 పేజీలు



# వెయ్యి ఎకరాల రామయ్య భూముల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాగా

అయోధ్య తరహాలో మరో పోరాటం దిశగా విహెచ్‌పి



9లో...



పోలీసు అమరవీరుల త్యాగ నిరతి ఫలితమే..

# శాంతి, సౌభ్రాతృత్వం

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఖమ్మం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:
దేశం కోసం, దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీసు అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి సౌభ్రాతృత్వం అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సాయుధ బలగాలు స్మృతి పరేడ్ కార్యక్రమం నిర్వహించి ఘన నివాళుల ర్పించారు. దేశ వ్యాప్తంగా 2021 సెప్టెంబర్ నుంచి 2022 ఆగస్టు వరకు ఉగ్రవాదులు, తీవ్రవాదు చర్యలలో అమరులైన 264 మంది

2లో...



వేలి ముద్రల దొంగలున్నారు..

# జాగ్రత్త

- ఆధార్ బయోమెట్రిక్ లాక్ విధానం
- కేవైసీ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అప్రమత్తం
- వేలిముద్రల డేటాను సేకరిస్తున్న మోసగాళ్ళు
- క్యూఆర్ కోడ్ భారినపడకుండా జాగ్రత్తలు

రఘునాథపాలెం, ప్రభాతవార్త:
ఆర్థిక లావాదేవీల విషయాల్లో, సిమ్‌కార్డులు కొనుగోలు చేసే సందర్భాల్లో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. ఆధార్‌కు అనుసంధానం చేస్తూ ఎంఆధార్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలి. ఆధార్ కార్డు జారీ చేసినప్పుడు వేలిముద్రలు, కనుపాపల ఐరీస్ తీసుకొని డేటాను నిక్షిప్తం చేస్తుంటారు. ఆధార్ అనుసంధానిత పథకాలలో వ్యక్తుల ధృవీకరణ క్షణాల్లో పూర్తవుతుంది. రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీని దృష్టి పెట్టుకుని వేలిముద్రల దొంగలపై

2లో..



2లో...



నేలకొండపల్లిలో..

# స్టేషన్ హాల్ట్

## డోర్నకల్-ఖమ్మం- మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ ప్రతిపాదన వాట్సాప్‌లో హల్‌చల్

నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్తః
డోర్నకల్ టూ మిర్యాలగూడ వయా నేలకొండపల్లి మీదుగా కొత్త రైల్వేలైన్ ఏర్పాటు కానున్నదని, ఈ మేరకు ఒక ప్రయివేట్ కన్సల్టెన్సీ సర్వే చేసిన నివేదిక ఒకటి బయటపడి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇందులో దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైల్వే లైన్ నమూనా చిత్రం ప్రకటించడం గమనార్హం. ఇందుకు సంబంధించి వాట్సాప్‌లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో డోర్నకల్- ఖమ్మం- మిర్యాలగూడ మధ్యలో కొత్త రైల్వే లైన్‌కు ఏర్పాటు కానున్నట్లు, సికింద్రాబాద్, విజయవాడ, సికింద్రాబాద్ -రేపల్లె లైన్‌లను కలుపుతూ రైల్వేశాఖ

# డ్వాక్రా గ్రూపులకు గ్రామ దీపిక టోకరా

- సభ్యులకు తెలియకుండా రూ.24లక్షలు స్వాహా
- కిలాడీ లేడికి వత్తాసు పలుకుతున్న అధికార పార్టీ నాయకులు

16లో...





నిబంధనలా..

# అవెక్కడ..?

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : దీపావళి అనగానే బాంబులు గుర్తుకొస్తాయి. చిన్నా.. పెద్దా అందరూ ఇంటిల్లి పాది సరదాగా దీపావళి పండుగను బాంబులను కాలుస్తూ ఆనందంగా గడుపుతారు. ఆ బాంబుల విక్రయాలకు సంబంధించి ప్రతి ఏటా దుకాణాలను ఒకే వద్ద ఏర్పాటు చేస్తారు. కాగా రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఫైర్, ఆర్డీవో కార్యాలయాల నుంచి దుఖాణాలను ఏర్పాటు చేసేవారు లైసెన్సులను పొందాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం దుఖాణాలను ఏర్పాటు చేసుకుని విక్రయాలను కొసాగించాలి. కానీ అందుకు విరుద్ధంగా నిబంధనలేమీ పాటించకుండానే దుకాణాల ఏర్పాటు ప్రతి ఏటా యథేచ్ఛగా నిర్వహిస్తూ విక్రయదారులు సొమ్ము చేసుకుంటున్నారు.

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాల్సిన ఆయా శాఖల అధికారులు మాత్రం తమ కేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం చెప్పుకోదగ్గ విషయమని పలువురు బహిరంగంగానే ఆరోపణలు గుప్తిస్తున్నారు. లైసెన్సులు పొందెందుకు ఒక్కో శాఖకు సంబంధించి ఆమ్యామ్యాలు ముట్టచెబుతున్నందునే నిబంధనలను పాటించినా పాటించకున్నా పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు. కొన్ని శాఖలకు సంబందించి నిర్ధేశించిన మొత్తాన్ని కడితేనే లైసెన్సులు చేతికొస్తాయనే విమర్శలు లేకపోలేవు.. బాంబుల దుఖాణాలను ఏర్పాటు చేసే వారు ఒక్కొక్క

2లో...

- బాంబుల దుకాణాల ఏర్పాటుపై సర్వత్రా విమర్శలు
- పట్టించుకోని ఆయా శాఖల అధికారులు
- ప్రతి ఏటా చూసీచూడనట్లుగా అధికారుల తీరు
- అంతా 'మామూలే'గా అంటూ విమర్శలు

## పోలీసు అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసుల పేర్లను ప్రాంతాలను అడిషనల్ డిసిపి శభరిష్ ఒక్కొక్కటిగా చదువుతూ వరికి ఖమ్మం జిల్లా పోలీసుల తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, అంతర్గత భద్రత కోసం పోలీసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా కుటుంబాలకు, పండుగలకు దూరంగా ఉంటూ కఠిన పరిస్థితులలో కూడా అహర్నిశలు కష్టపడి నిస్వార్ధంగా తమ సేవలు అందిస్తూ శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసు కమిషనర్ విష్ణు యస్.వారియర్ మాట్లాడుతూ 959 అక్టోబర్ 21 నాడు చైనా దురాక్రమణదారులను ఎదుర్కొంటూ కేంద్ర రిజర్వు పోలీసు దళాలకు చెందిన పది మంది జవాన్లు లడక్‌లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారని అప్పటి నుండి ప్రతి ఏటా అక్టోబర్ 21న అమర జవాన్ల స్మారక దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్, అడిషనల్ డీసీపీలు శభరిష్, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు రామోజీ రమేష్, ఆంజనేయులు, రహమాన్, ప్రసన్నకుమార్, భస్వారెడ్డి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేలిముద్రల దొంగలు ఉన్నారు జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)

అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో, వ్యాపార సంస్థల్లో ఇలాంటి మోసగాళ్ల డేటాను సేకరించి నగదు అపహరిస్తున్నారన్న ఫిర్యాదులపర్వం ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్నాయి. నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని తెలిసి తెలియని అమాయకత్వంలో బ్యాంకుల వద్ద ఇలాంటి మోసాలకు నగదు డ్రా చేసే సందర్భాల్లో చరవాణిల్లో పక్కవాళ్ల కన్నపడటంతో క్షణాల్లో డబ్బు మాయం అవుతుంది. ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే బయోమెట్రిక్ వివరాలను లాక్‌చేసుకొని అవసరమైనప్పుడు ఆన్‌లాక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు సంబంధించిన సందేశాలు, ఎస్ఎంఎస్ లేదా ఎంఆధార్‌ను వినియోగించుకోవచ్చు. ఆధార్‌తో అనుసంధానమైన సిమ్‌కార్డు ఉన్న స్మార్ట్ ఫోన్‌లో ఎంఆధార్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీనిలో ఆధార్ నెంబర్ నమోదు చేసి సూచనలు పాటిస్తే పూర్తవుతుంది. తదుపరి 16 అంకెల వర్చువల్ ఐడిని సృష్టించుకోవాలి. దీనికి 24 గంటలకు ఒకసారి మార్చుకోవడం ద్వారా నమోదయ్యాక యాప్‌లో ఆధార్ కార్డు ప్రత్యక్షమవుతుంది. తదుపరి కింది భాగాన సర్వీస్ మై ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ వంటి విభాగాలు ఉంటాయి. మై ఆధార్‌ను క్లిక్ చేస్తే గెట్ ఓటిపి క్యూఆర్ కోడ్, ఈకెవైసీ అంతెటికేషన్ హిస్టరీ లభిస్తుంది. దీని వలన ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంక్ ఖాతా అప్డేట్ హిస్టరీ వంటివి ఇలాంటి మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చును. యూపిఐ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫోన్ నెంబర్ నగదు బదిలీ ద్వారానే బిల్లులను చెల్లిస్తుంటారు. ఇవన్నీ ఖాతాదారులు ఆధార్ ఫోన్ నెంబర్ జతచేస్తేనే సాధ్యమవుతుంది. అదే ఏటిఎంలో అయితే నగదును కార్డు, పిన్‌ను వినియోగించుకొని ఉపసంహరిస్తుంటాం. ఇవి పట్టణాల్లో ఎక్కువగా వినియోగం ఉన్న గ్రామాల్లో మాత్రం ఏటిఎంలు అతి తక్కువగా ఉన్నాయి. గ్రామీణులకు ఆసరా పించన్లుతదితర ప్రభుత్వ పథకాల లబ్ధి అందించటానికి ఖాతాల్లో నగదును జమ చేసేందుకు బ్యాంకింగ్ సర్వీస్ పాయింట్‌ను బ్యాంక్‌లు నెలకొల్పాయి. ఆధార్‌తో అనుసంధానమయ్యే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పాటు సాధారణ బ్యాంక్ ఖాతాదారులకు కూడా నగదును ఈ కేంద్రాల్లో ఉపసంహరించుకోవటానికి వెసులుబాటు ఉంటుంది. గరిష్టంగా ఒక వ్యక్తి రోజుకు రూ. 30 వేల వరకు బ్యాంక్ నుండి విత్‌డ్రా చేసుకోవటానికి అవకాశంఉంది. అది అలా ఉండగా ఒక బ్యాంక్ తరుపున నిర్వహించే కేంద్రంలో ఏ బ్యాంక్ ఖాతాదారుడైనా ఆధార్ అనుసంధానిత వివరాతో వేలిముద్రలు వేసి కూడా నగదు ఉపసంహరించుకోవచ్చు. ఈ సదుపాయాన్ని ఇటీవల వివిధ ప్రాంతాల్లో నేరగాళ్ళు దుర్వినియోగం చేస్తున్నారని, తద్వారా మోసాల బారినపడి నష్టపోతున్నారు. తాజాగా ఖాతాదారుల వేలిముద్రలు, ఆధార్ వివరాలు సేకరించే పనిలో బ్యాంకులు సన్నద్ధమయ్యాయి. తదుపరి సుదూర ప్రాంతాల్లో తమకు అనువుగా ఉన్న గ్రామాల్లోని సీఎస్‌పీల దగ్గర అట్టి వేలిముద్రల సాయంతో సంబంధిత ఖాతాలోని నగదును అపహరిస్తున్నారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో ఇలాంటి నేరగాళ్లు పాల్పడిన తీరుపై బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. వేలిముద్రల సమాచార రక్షణకు వివరాలను లాక్ చేయటానికి బయోమెట్రిక్ లాక్‌ను టచ్ చేయాల్సిన తీరుపై బ్యాంకులలో ఖాతాదారులకు అవసరమగు సూచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆధార్ అనుసంధానిత వేలిముద్రలను ఎవరైనా అక్రమంగా ప్రయత్నించినా, బయోమెట్రిక్ టచ్‌తో పాటు అన్‌లాక్ విధానంలో తెలిసిపోతుంది. ఆధార్ వివరాల రక్షణను దృష్టిలో పెట్టుకొని బయోమెట్రిక్ లాక్ కిందే ఆధార్ లింక్ ఉంటుంది. దీనికి కూడా వర్చువల్ ఐడి ఓటిపి వంటివి నమోదు చేశాక ఆధార్ లాక్ అవుతుంది. తదుపరి వర్చువల్ ఐడిని మాత్రమే వినియోగించాల్సి ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఖాతాదారుల వివరాలు, సిఎస్‌పిలో నిల్వ ఉండకుండా మార్ఫో ఆర్డి సెన్సర్ పరికరాలను వాడుతుండటం వల్ల వీటికి చెక్ పడనుంది. ఖాతాదారులు వేలిముద్రలు వేయగానే ఆ వివరాలు బ్యాంక్ సర్వర్‌కు వెళ్లి దృవీకరణ పొందిన అనంతరం ఆటోమెటిక్‌గా అవి తొలగిపోతాయి. దీని వలన ఈ కేంద్రాల్లో లావాదేవీలు సురక్షితమే అయిన ఆధార్ బయోమెట్రిక్‌ను లాక్ చేసుకుంటే మోసపోయే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి. ప్రధానంగా సిమ్‌కార్డులు కొనుగోలు చేసే వినియోగదారులు ఆధార్, ఓటిపి వంటివి బ్యాంక్ లింకులతో కూడిన అనుసంధానాన్ని కేవలం ఖాతాదారులు తప్ప పక్క వారికి తెలియకుండా అప్రమత్తంగాఉంటే వేలిముద్రల దొంగల బారి నుండి రక్షించుకోవటానికి వీలుంటుంది.

# డ్వాక్రా గ్రూపులకు గ్రామదీపిక టోకరా

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని ఇందిరాక్రాంతి పదం ఐకేపీలో గ్రామదీపికల చేతివాటం కొనసాగుతుంది. గ్రూపు సభ్యులకు తెలియకుండా లక్షల రూపాయలు స్వాహా చేసిన సీసీలు కానీ, ఏపీఎం కానీ స్పందించకపోవడంతో ఈ పంచాయతీ పోలీసు స్టేషన్‌కు చేరింది. వివరాలలోకి వెళితే .. భద్రాచలం పట్టణంలో మదర్‌థెరిస్సా సమైఖ్యకి చెందిన డ్వాక్రా గ్రూప్ గ్రామదీపికగా వ్యవహరిస్తున్న ఓ మహిళ తన సమైఖ్యలోని గ్రూపుల పేరుమీద గ్రూప్ సభ్యులు తెలియకుండా వ్యక్తిగతంలో సుమారు రూ.24లక్షలు వివిధ పేర్లతో శ్రీనిధి, గేదెల లోన్, వ్యక్తిగత లోన్ పేర్లతో తీసుకుంది. అవి తిరిగి చెల్లించపోవడంతో బ్యాంకు వారు మదర్‌థెరిస్సా సమైఖ్యలోని గ్రూపు సభ్యులను నిలదీస్తున్నారు. ఇదేమిటి అని గ్రూప్ సభ్యులు ఐకేపీ కార్యాలయంలోని సీసీని ఏపీఎంన అడగగా మీ గ్రామ దిపికతో మీరే తేల్చుకోండి అని వాళ్ళు చేతులెత్తేయడంతో గ్రూప్ సభ్యులందరూ కలిసి గ్రామ దీపికను శుక్రవారం తన నివాస గృహంలో నిలదీశారు. ఈ కిలాడి గ్రామదీపికకు మద్దతుగా పట్టణంలో అధికార పార్టీ టిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, నాయకులు కలిసి ఆమెకు మద్దతుగా వచ్చి కాలనీ వాసులను గ్రూపు సభ్యులని ఇష్టం దుర్భాషలాడారు. అధికార పార్టీ నాయకుల తీరుపై స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసి మా కాలనీలోకి మీరు రావద్దని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కాలనీ నుండి తరిమేశారు. ఈ విషయాన్ని కాలనీవాసులు గ్రూప్ సభ్యులు అందరూ కలిసి భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూపాయి రూపాయి దాచుకొని డ్వాక్రాలు కట్టుకుంటున్న మహిళలకు ఇటువంటి గ్రామదీపికలు ఈ విధంగా టోక్రా పెట్టడం వారికి అధికార పార్టీ వారు వత్తాసు పలకడం భద్రాచలంలో చర్చనియాంశంగా మారింది. సంబంధించిన గ్రామదీపికను తమ విధుల నుండి వెంటనే తొలగించాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా ఐకేపీ అధికారులు, బ్యాంకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

## అక్రమ కేసు నమోదు శోచనీయం

**స్తంభాద్రి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని వైరా రోడ్‌లో చేపల మార్కెట్‌ను మున్సిపల్ అధికారులు అక్రమంగా కూల్చివేస్తున్న సందర్భంలో అడ్డుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటేబాబా మీద అక్రమ కేసు నమోదు చేయడం శోచనీయమని తెలుగుదేశం కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం బాబా



స్వగృహానికి వెళ్లిన నాయకులు అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని ఆయనను పరామర్శించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి జీవన్‌కుమార్, కార్యదర్శులు తోటకూరి శివయ్య, చేతుల నాగేశ్వరరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కర్నాటి సీతారాములు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కన్నీటి పృధ్వీ, నాయకులు పాలడుగు కృష్ణప్రసాద్, చావా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో స్టేషన్ హాల్ట్

(మొదటి పేజీ తరువాయి..)

వద్ద ప్రతిపాదనలున్నట్లు ప్రఛారం జరుగుతోంది. రైల్వే ఇంజనీరింగ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఒక ప్రయివేట్ కన్సల్టెన్సీ ప్రతిపాదనలు సిద్దం చేసినట్లు ప్రఛారం సాగుతోంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 133 కిలోమీటర్ల రైల్వే లైన్‌కు డిపిఆర్ ఇచ్చినట్లు ప్రఛారంలో ఉంది. ఇందులో రెండు జ క్షన్‌లు, 8 క్రాసింగ్‌లు, నేలకొండపలి ్లలో స్టేషన్‌హాల్ట్ ఉండనున్నట్లు ఈ ప్రఛారంలో ఉంది. దాదాపు రూ.1295 కోట్లతో పాపటపలి ్ల, గోళ్ళపాడు, గుర్రాలపాడు, గువ్వలగూడెం, నేలకొండపలి ్ల, రామచంద్రాపురం, కోదాడ, హుజూర్‌నగర్, ఎర్రగుట్ట, వరదాపురం, జాన్‌పాడ్‌లను కలుపుతూ సుమారు 93 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ప్రఛారం సాగుతోంది. ఇదే రైల్వే లైన్ ఏర్పాటు జరిగితే హుజూర్‌నగర్, కోదాడ, నేలకొండపలి ్ల ప్రాంతాల ప్రజలు ఆనందోత్సవాలతో హర్షం వ్యక్తం చేసారు.

## నిబంధనలా.. అవెక్కడ..?

(మొదటి పేజీ తరువాయి..)

దుఖాణానికి సంబందించి సుమారు రూ.15 నుంచి 20వేల వరకు లైసెన్సులకు ముట్టచెబుతున్నారనే ఆరోపణలు లేకపోలేవు. దీంతో దుఖాణాల ఏర్పాటుకు సంబందించి అదే విధంగా గోదాములకు సంబందించి ఆయా శాఖల అధికారులు ఎటువంటి తనిఖీలు పరిశీలనలు లేకుండానే లైసెన్సులను జారీ చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అదే విధంగా బాంబుల విక్రయాలకు సంబందించి విక్రయదారులు బాంబులను తాము కొనుగోలు చేసినదానికంటే కూడా మూడింతల ధరలకు బాంబులను విక్రయిస్తూ కొనుగోలు దారులకు కుచ్చుటోపీ పెడుతున్నారనే ఆరోపణలు లేకపోలేవు. ఇక దుఖాణాల ఏర్పాటుకు సంబందించిఎటువంటి ప్రమాదం జరిగినా ఫైర్ సిబ్బంది సులభంగా దుఖాణం చుట్టూ తిరిగే విధంగా దుఖాణాలను ఏర్పాటు చేయాలి కానీ అందుకు విరుద్దంగా దుఖాణాలను ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే దుఖాణాల ఏర్పాటు జరుగుతున్నందున అధికారులు నిబంధనల ప్రకారం దుఖాణాలను ఏర్పాటు చేయిస్తారా లేక తమ కేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలీసు అమరవీరులకు తల వంచిన తుపాకి

### అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, ఎస్పీ

**మహబూబాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

ప్రజల రక్షణ కోసం అమరులైన పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీసు అమరవీరుల త్యాగాల స్మారక స్థూపాన్ని ఏర్పాటుచేసి పోలీసు సిబ్బంది గౌరవవందనం స్వీకరించి అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు త్యాగాలు మరువలేనివని అమరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజా అవసరాల కోసం, రక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రతి సందర్భంలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ నెల 21 నుండి 31 వరకు జాతీయ సమైక్యత కోసం ప్రజలకు పోలీసులు చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, డిఎస్పీలు సదయ్య, రఘు, రమణబాబు, జనార్ధన్ రెడ్డి, సిఐలు నర్సయ్య, లాలు బాబు, పూర్ణచందర్, ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత

**భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

టిఎస్ ఆర్టీసీ భూపాలపల్లి డిపో మేనేజర్ డిఎన్ రాజన్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఇచ్చిన 100రోజుల ఛాలెంజ్, రాఖీ పండుగ ఛాలెంజ్, దసరా ఛాలెంజ్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేశారు. మిగతా ఉద్యోగులు అందరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని డిపో మేనేజర్ రాజన్ ఉద్యోగులను కోరారు. అదేవిధంగా దీపావళి ఛాలెంజ్ మొదలయ్యిందని, ఈఛాలెంజ్‌లో విజేతలకు కూడా బహుమతులు అందించబడతాయని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజన్‌తో పాటు అసిస్టెంట్ డిపో మేనేజర్ జ్యోత్స్న, గ్యారేజీ ఇంచార్జ్ దత్తం, ఆర్టీసీ సెక్యూరిటీ బాపురెడ్డి, ఈడబ్ల్యూసీ మెంబర్‌లు వసుమతి, ఛక్రవర్తి, సేఫ్టీ వార్డన్ రవీందర్, డిపో సిఆర్‌సి చంద్రమౌళి, అవార్డు గ్రహీతలు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మోటమర్రిలో విషాదం అనారోగ్యంతో కొండలు మృతి

*బోనకల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
బాధితుల కుటుంబాలను రాష్ట్ర జిల్లా, మండల, గ్రామ తెలుగుదేశం నాయకులు శుక్రవారం పరామర్శించారు. నిన్న రాత్రి గుండెపోటుతో మృతి చెందిన బోనకల్ మండలానికి చెందిన మోటమర్రి వాస్తవ్యులు సొసైటీ డైరెక్టర్ తెలుగుదేశం నాయకులు మరీదు కొండలు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా।7 వాసిరెడ్డి, రామనాథం,



ఖమ్మం కో ఆపరేటీవ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బోజడ్ల అప్పారావు, బోనకల్ మండల టీడీపీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మోటమర్రి గ్రామ శ్రాఖ టీడీపీ అధ్యక్షులు షేక్ ఖాసీం, నాయకులు కె రవీంరద్ తదితరులు పరామర్శించారు. అనంతరం టీడీపీ నాయకులు మోటమర్రి గ్రామంలో ఇటీవల మృతిచెందిన గవర్రాజు, ఆదెమ్మ కుటుంబ సభ్యులు, కుమారులు గవర్రాజు చంద్రయ్య, వెంకయ్యలను పరామర్శించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన తాళ్ళూరు కిరణ్ నాన్న తాళ్ళూరు శంకరయ్య, నాయకులు పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన తాళ్ళూరు వెంకయ్య కుటుంబ సభ్యులు కుమారులు సురేష్, రమేష్‌లను నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను పాటించడం తప్పనిసరి

*కామేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ శుక్రవారం కోరారు. కామేపల్లి మండలం లాల్యాతండా పంచాయితీలో సర్పంచ్ మాలోతు రాంచందర్, ఉప సర్పంచ్ భూక్యా సునీత, శ్రీరాములు, పంచాయితీ కార్యదర్శి చరణ్ ఆద్వర్యంలో పంచాయితీ సిబ్బంది వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ముమ్మరంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అట్టి కార్యక్రమాలను ఎంపీడీవో సిలార్ సాహెబ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత,





ఆరోగ్యం, అభివృద్దికి సంబందించిన అంశాలపై గిరిజనులకు ఇంటింటా అవగాహన కల్పించి చైతన్య పరిచారు. జాతీయ పైలేరియా నిర్మూలన, నులిపురుగల నివారణ కార్యక్రమంలో భాగంగా మందులను పంపినీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జనావాస ప్రాంతాల్లో ఎట్టి పరిస్దితుల్లోనూ మురికి నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాల్సి ందేనన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వైద్య సదుపాయాలు వినియోగించుకోవాలని కోరారు. పైలేరియాను నిర్మూలించి, నులిపురుగులను నియంత్రించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## 108, 102 వాహనాలను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*
ఉమ్మడి జిల్లాల 108, 102, 1962 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ శుక్రవారం జిల్లాలో నడుస్తున్న అంబులెన్స్ సర్వీసులను తనిఖీ చేశారు. వాహనాల పనితీరు, పరికరాల పనితీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. 108 వాహనాలు పట్టణ ప్రాంతాల్లో 15 నిమిషాలు, పల్లె ప్రాంతాల్లో 20 నిమిషాల్లో క్షతగాత్రులను చేరుకొని వారికి నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. గర్భిణీలకు 102 ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్బంది పాల్గొన్నారు.

## చిమ్నాతండాలో పశువైద్యశిబిరం



*సుజాతనగర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*
జాతీయ సేవా పథకం కింద ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజ్ అశ్వారావుపేట విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని చిమ్నాతండాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ నాగులు పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు, పశువైద్య సిబ్బంది రుక్సాన, రవి, నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

### అపరిచిత వ్యక్తుల పట్ల

## అప్రమత్తంగా ఉండండి: ఎసిపి

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎంతో మంది సమాజంలో నూతన పరిచయాలు పెంచుకొని స్నేహం చేసి తర్వాత మోసాలకు పాల్పడతారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం రూరల్ ఏసీపీ బసవ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో నిర్వహించిన పోలీస్ కవాతులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో ఉన్న నూతన పరిచయాలు తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. ఎంతో ముఖ్యమైన వ్యక్తిగత వ్యక్తులకు సమాచారం వ్యక్తిగత సమాచారం ఇవ్వాలని అపరిచితులకు నమ్మొద్దని సూచించారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా ఉన్నాయని, అలాంటి వారికి ఫోన్ నెంబర్లు, ఆధార్ నెంబర్లు, ఓటీపీ నెంబర్లు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. గ్రామంలో యువకులు ఏలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా ఉన్నత చదువులు చదివి దేశానికిచ, రాష్ట్రానికి, కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సతీష్, ఎస్సై నందీప్, కొండపల్లి ఎస్సై స్రవంతి, తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో

## వివాహిత ఆత్మహత్య

*సారపాక ప్రభాతవార్త:*
ఆర్థిక ఇబ్బందులతో ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సారపాకలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారపాక భాస్కర్‌నగర్‌కి చెందిన గుంజా శివమ్మ(35), భర్త నాలుగేళ్ల క్రితం మృతిచెందాడు. దీంతో ఆమె తన పిల్లలతో కలిసి పుట్టింటి వద్ద ఉంటోంది. కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తుంది. గురువారం కుటుంబసభ్యులు ఊరికి వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న శివమ్మ సాయంత్రం సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు కుటుంబసభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని మృతికి గల వివరాలు సేకరించారు. శివమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లి మల్లీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ఐ రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్‌లో ఒక శుభకార్యక్రమంకు వెళ్ళి తిరిగి ఖమ్మంకు వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్‌కు చెందిన బస్సులో శుక్రవారం రాత్రి నేలకొండపలి ్లకి రాగా హటాత్తుగా బస్సులో పొగలు రావడంతో ప్రయాణీకులు తీవ్ర ఆంధోళనకు గురైనారు. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డు ప్రక్కకు ఆపటంతో ప్రయాణీకులు దిగటంతో తృటిలో ప్రమాదం తప్పింది. బస్సులో 40 మంది ప్రయాణీకులు ఉన్నారు. కొంత సేపటికి బస్సులో పొగలు రావడం ఆగిపోయాయి. దీంతో ప్రయాణీకులు ఊపిరిపీల్చు కున్నారు.

## అఖిల భారత యాదవ మహాసభను జయప్రదం చేయండి: మల్లిబాబు



*కామేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
అఖిల భారత యాదవ మహాసభ ప్రచార పోస్టర్‌లను గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం కామేపల్లిలో ఆవిష్కరించారు. ఈ నెల 23న బైపాస్ రోడ్డు ఖమ్మంలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో అకిల భారత యాదవ మహాసభ జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని, జిల్లాలోని యాదవుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరపబడుతుం దన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం కురుమ, యాదవులపై విశ్వాసంతో సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని, కానీ జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం లేదని, అభివృద్ధి జరగడం లేదని తెలిపారు. ఖమ్మం జిల్లా గొర్రెల మార్కెట్ యార్డు నిర్మాణం గొర్రెలకు బదులుగా నగదు బదిలీ పంపినీ కార్యక్రమం, తదితర కార్యక్రమాలపై గొర్రెలు పెంపకం దారుల సంఘాల అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలలో పదవులు సాధించిన యాదవ ముఖ్యులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు కృష్ణయాదవ్, ప్రొపెసర్ సింహాద్రి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఎం రమేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవి యాదవ్, మేకల రాజేందర్, మచ్చ శ్రీనివాస్, చిన్నం మల్లేష్, కురుమ, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షులు లోకేష్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అఖిల భారత్ యాదవ మహాసభ మండల నాకయకులు, గొర్రెల సంఘాల అధ్యక్షులు ముత్తెబోయిన రామ్మూర్తి, కాట్రాల రాంబాబు, మేక నాగయ్య, పుచ్చకాయల అప్పారావు, చింతల పెద్ద వెంకయ్య, అరిపిన్ని అశోక్, తిరపయ్య, మేకల లక్ష్మీనారాయణ, సురేష్, ముత్తయ్య పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో లాన్‌టెన్నిస్ పోటీలు



*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో శుక్రవారం లాన్‌టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్‌రావు, శ్రీనివాసరెడ్డి, దుర్గి రాజు, సాగర్, మహేష్, వినయ్, అశోక్‌లు పాల్గొన్నారు.




## దళిత బంధు యూనిట్లను పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం మండలంలో తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా 22 మంది లబ్ధిదారులకు గాను 20 యూనిట్లు మంజూరి కాబడినవి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంజూరి కాబడిన లబ్ధిదారులలో 20 యూనిట్ల గ్రౌండింగ్‌ను బి.నాగలక్ష్మి మండల ప్రత్యేక అధికారి భద్రాచలం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లా కలెక్టర్‌కి రిపోర్ట్ చేశారు. ఈ వేరిఫికేషన్‌లో లబ్దిదారులు, మండల ప్రత్యేక అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చర్ల మండలంలో పర్యటించనున్న మాజీ ఎంపీ పొంగులేటి

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో తెరాస రాష్ట్ర నాయకులు మరియు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించ నున్నారు. పొంగులేటి వెంట జిల్లా జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజక వర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యలు పర్యటించనున్నట్లు స్థానిక మండల టిఆర్ఎస్ నేతలు తెలిపారు. కావున మండల టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అబిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## వాసవి ప్రజావేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

సారపాక, ప్రభాతవార్త :

వాసవి ప్రజ్ఞావేదిక 4వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని సారపాక రైతువేదికలో భగవద్గీత, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీసత్యసాయి, ఎంపీపీఎస్ గాంధీనగర్, ఆచార్య, సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు హాజరయ్యారు. అదేవిదంగా శనివారం భద్రాచలంలో గల ఎల్.ఎఫ్, సెయింట్‌ఫాల్స్, త్రివేణి, రూపా,సరస్వతి శిశుమందిర్ పాఠశాలలోని విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలియజేశారు. ప్రాజెక్టు చైర్మన్, డిస్ట్.వీ106ఏ సహాయ కార్యదర్శి సుబ్బారావు, పచ్చిపులుసు లలిత కుమారి, క్లబ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి జగదీష్, శిఖాకొల్లి సుజాత, కార్యదర్శి రేపాక శ్రీనివాసరావు, గోకవరపు భవాని, ఉడతా నగేష్ కుమార్, దోసపాటి సురేష్, గుడిమెట్ల సాగర్, అనుమొల జ్ఞానేశ్వర్, రేపాక రాజ్యలక్ష్మీ, గోకవరపు హరిప్రసాద్, రాయపూడి రవికుమార్, పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయ్యప్ప కాలనీలోని 200ల కుటుంబాలకు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతులమీదుగా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో భద్రాచల ప్రాంత ప్రజలు విలవిల్లాడిపోయారని, ఆ కష్టాల్లోంచి కోలుకుంటున్నా సమయంలో గోదావరి ఉగ్రరూపం దాల్చి రెండు మూడు పర్యాయాలు లోతట్టు ప్రాంతాల నివాసాలను ముంచెత్తి వాళ్ళని నిలువునా నీడ లేకుండా చేసిందని, అలా నష్టపోయిన అయ్యప్ప కాలనీకి చెందిన 200 నివాసిత కుటుంబాలకు నా వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ తరపున నిత్యవసర సరుకులు వారికి అందజేయడం వల్ల వారికి ఒక పూటైన అన్నం పెట్టగలుగుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, తాండ్ర నరసింహారావు, బొలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, దుద్దుకూరు సాయిబాబా, దొడ్డిపట్ల సత్య లింగం, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, మైనార్టీ సెల్ మహమ్మద్ ఖాన్, చింత్రియాల సుధీర్, ఎడారి ప్రదీప్, తరుణ్ మిత్ర, సుబ్రహ్మణ్యం, పులిదిండి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం విజయవంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మండల పరిధిలోని పాతమారేడుబాక ఎంపీపీ స్కూల్ వద్ద ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఆయుర్వేద వైద్యురాలు డా.ఉషారాణి, నర్సాపురం ఆయుష్ వైద్యురాలు డా.జ్యోతి, ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు ఆయుర్వేదం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఈ నెల 23వ తేదీన ధన్వంతరీ జయంతి సందర్భంగా ఈ యొక్క వైద్యశిభిరాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. అల్లోపతి వైద్యం కంటే ఈ ప్రాచీణవైద్యం గొప్పదని తెలిపారు. వివిధ దీర్ఘకాలిక రోగాలు, బీ.పీ. షుగర్ కాళ్ళనొప్పులు, స్త్రీలకు ఋతుక్రమానికి సంబంధించిన వ్యాధులకు, చర్మ రోగాలకు, అజీర్ణం, పక్షవాతం వంటి మరెన్నో రోగాలకు మందులు ఆయుర్వేదంలో ఉన్నాయని అన్నారు. తొలుత ఈ వైద్యశిభిరాన్ని స్థానిక సర్పంచ్ కుర్సం వీరమ్మ ప్రారంభించగా సుమారు ఈ వైద్యశిభిరంలో 181 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరభద్రం, ఈశ్వరి, నర్సాపురం పీహెచ్‌సీ సిబ్బంది, హెచ్.వీ.రాంబాయి, ఏఎన్ఎం పూర్ణ, ఆయా వర్కర్‌లు తులసీ, కృష్ణవేణి,లక్ష్మీ, హెచ్ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సభ్యుడిగా ఎన్నికైన సంతోష్‌కు సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ మండల కార్యాలయంలో నియోజకవర్గ బి.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి అధ్యక్షతన టీపీసీసీ సభ్యుడిగా ఎన్నికైన చందా సంతోష్‌కుమార్‌ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి అధికార పార్టీ తీర్థంపుచ్చుకున్నప్పటి నుండి కార్యకర్తలకు అండదండగా ఉంటూ ప్రతి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని రాష్ట్ర కమిటీ గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా చందా సంతోష్‌కుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్సా ఆనంద్, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, మణుగూరు టౌన్ అధ్యక్షులు పిరినాకీ నవీన్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బోడ దివ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, మండల నాయకులు కువ్వారపు వెంకటేష్, వెంకటరమణ, కుంజా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వీమ్మర్లకు వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పొదెం వీరయ్యను శుక్రవారం భద్రాచలం గోదావరి వరదల సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన గజ ఈతగాళ్ళుకు వేతనాలు చెల్లించాలని వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో వారు ఎన్నిసార్లు సబ్ కలెక్టర్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన వారికి నేటికి వేతనాలు చెల్లించలేదని, సగం కంటే తక్కువ వేతనాలు తీసుకొని సరిపెట్టుకోవాల్సిందిగా తెలియజేస్తున్నారని, ఇది చాలా బాధాకరమైన పరిస్థితులని రాత్రింబగళ్లు కష్టపడి వరదల సమయంలో అధికారులకు, అందరికీ అందుబాటులో ఉండి విధులు నిర్వహించామని ఇప్పుడు మూడు నెలలు గడుస్తున్న ఇంకా వేతనాలు చెల్లించకపోవడం చాలా దారుణమని వారు వాపోయారు. దీనికి శాసనసభ్యులు స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు వచ్చి రూ.1000 కోట్లు హామీ ఇచ్చి వెళ్ళారు కానీ అవి గాలి మాటలని ఇటువంటి పరిస్థితులను బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలని, కనీసం కష్టపడిన వంట మాస్టర్‌లకి, భోజనాలు క్యాటరింగ్ ఇచ్చిన హోటల్ల్‌కు, గజ ఈతగాళ్లకు కూడా బిల్లులు చెల్లించని పరిస్థితిలో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీలు ఉన్నాయని, ఈ ప్రాంతంపై వారికి ఉన్న నిబద్ధత దీనిబట్టి అర్థమవుతుందని అన్నారు. వెంటనే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వీరికి వేతనాలు వచ్చే విధంగా చర్చలు చేపడతానని హామీ ఇచ్చారు.

# జోడో యాత్రకు జిల్లా నుంచి భారీగా శ్రేణుల తరలింపు

### విలేకర్లతో పువ్వాళ్ళ



*మధిర, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

జాతయ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంపీ రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్రను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని జిల్లా అద్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ నెల 27 నుండి తెలంగాణలో కొనసాగుతున్న రాహు/ల్ పాదయాత్రను విజయవంతం చేసే దిశగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేశవ భవన్‌లో ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ప్రజాస్వామ్య విలువలకు ప్రజా సంక్షేమానికి దేశభద్రతకు అభివృద్ధికి విఘ్నాతం కల్పిసూనత దేశ సంపదను, ఆస్తులను అమ్ముతూ ప్రభుత్వ రంగమే లేకుండా కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఆర్థిక సంక్షోభం దిశగా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న పాలన విధానాలపై సమర శంఖం పూరిస్తూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారతీయ లందరిని ఐక్యం చేసే దిశగా భారత్ జోడో యాత్ర చేపడుతున్నాం ‘న్నారు. తెలంగాణలో కొనసాగుతున్న ఈ యాత్రను విజయవంతం చేసే దిశగా జిల్లా నుండి 40వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు యాత్రలో పాల్గొనేలా చర్యలు చేపట్టామని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం నుండి కూడా పెద్ద ఎత్తున యాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పద్దతిలో జాతీయ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులుగా మల్లికార్జున ఖర్గే విజయం సాధించారని హర్షం వ్యక్తం చేసిన ఆయన దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ సమావేశంలో మధిర మండల పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ అద్యక్షుడు చావా వేణు, ఎర్రుపాలెం మండల అద్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం నర్సింహారావు, మిర్యాల రమణ, విజయకుమార్, కర్నాటి రామారావు, బాలరాజు, కౌన్సిలర్లు కోనదని కుమార్, మునుగోటి వెంకటేశ్వర్లులతో పాటు పలువురు పాల్గొన్నారు.




## అనుమతి పొందిన పురుగు మందులను రైతులకు విక్రయించాలి



*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*

ప్రభుత్వ అనుమతి పొందిన పురుగు మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు పురుగుమందుల షాపు యజమానులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు పురుగు మందుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిష్టర్లను, ఇన్‌వాయిస్‌లు, బిల్లుబక్కులను, స్టాక్‌బోర్డుల వివరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. స్టాక్ రిజిష్టర్లను, స్టాక్‌బోర్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రొవిజనల్ సర్టిఫికెట్లను లైసెన్స్‌లో పొందపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి లేని పురుగు మందులు షాపులో నిల్వఉన్నా, రైతులకు విక్రయించాలని చూస్తే శాఖాపరమైన తీసుకుంటామని, వ్యవసాయశాఖ నిబంధనలకు లోబడి పురుగు మందులను అమ్మకాలు జరపాలని, ప్రభుత్వ అనుమతి లేని నిషేదిత కలుపుమందు గ్లైఫోసేట్‌ను షాపులో నిల్వచేయరాదని హెచ్చరించారు.

## అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో పాటు అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవనంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న జిల్లాలోని పాకాల కొత్తగూడ మండల కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి. సక్రు, సహాయ కార్యదర్శి పుల్లన్న, నాయకులు ఎస్‌కె. బాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీలు అభివృద్ధి చెందాలి

### చట్టాలను అమలు పరచాలి...



*బోనకల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశ చర్చవేదిక కార్యక్రమం సర్పంచ్ మర్రి తిరుపతిరావు అద్యక్షతన శుక్రవారం నిర్వహించారు. బాలల పరిరక్షణ కమిటీ జిల్లా సభ్యురాలు స్రవంతి మాట్లాడుతూ... బడి మానేసిన పిల్లలను బడిలో చేర్చాలని బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఆడపిల్లలపై అఘాయిత్యాలు హింసించడం అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ.... గ్రామంలో నిత్యం మన చుట్టూ జరుగుతున్నటువంటి మానవ సంబందాలలో భాగంగా బాలల పరిరక్షణ చట్టాలను అమలు పరిచే విధంగా బాల్య వివాహాలు జరగకుండా కాపాడాల్సిన బాద్యత కమిటీపై ఆదారపడిందని, ప్రతి శిశువు పుట్టిన దగ్గర నుండి జీవన విధానం కొనసాగేంతవరకు ప్రతి ఆశా కార్యకర్త, ఆర్‌ఎంపీ, డాక్టర్ల పర్యవేక్షణలో ఆరోగ్య పరమైన సమస్యలు లేకుండా వైద్యసేవలు సహాయ సహకారాలు అందించి శిశు బ్రతుకు తెరువు కోసం జీవన విధానాన్ని కొనసాగింపుగా అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి ఆ కేంద్రాల ద్వారా వారికి తినేటటువంటి ఆహార పదార్ధాలు అలవాటులను నేర్పించి వారి యొక్క పరిపుష్టిని పెంచేందుకు కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి పోషక పదార్ధాలను అందించి వారికి ఒక పేరు గుర్తింపును అందించి అట్టి పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని పాఠశాలల్లో చేరినటువంటి విద్యార్ధి ఉపాద్యాయుల ద్వారా స్కూలుకు వచ్చే విధంగా చదువుకునే విధంగా తల్లిదండ్రుల ద్వారా నైపుణ్యతను గుర్తించి పై చదువులకు వెళ్ళేందుకు అవకాశాలు కల్పించాలని పాఠశాలలో సక్రమంగా చదువుకునేందుకు ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని కోరారు. పై చదువులకు వెళ్ళేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించి బాల బాలికలైన 18సంవత్సరాలు రాకుండా బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పూజారి గానీ చర్చి ఫాదర్ గాని మజీదు పెద్దలు గాని గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు గాని, పిల్లల అభివృద్ధి కోసం వారి యొక్క జీవన విధానం కొనసాగించేందుకై కృషి చేయాలని కోరారు. వారి యొక్క రక్షణ చట్టాలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకొని ఎటువంటి బాల బాలికలపై అవరోధాఉల జరగకుండా కాపాడాల్సిన బాధ్యత ఈ యొక్క బాలల పరిరక్షణ కమిటీ బాధ్యత వహించాలని నేటి బాలురే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ యొక్క పరిరక్షణ కమిటలు పనిచేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ జిల్లా సభ్యులు పెసా స్రవంతి, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, చైల్‌నడ ఎపెక్ట్ సంస్ధ సభ్యులు నర్సమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ దీపికలు, చర్చి ఫాదర్, గ్రామ పెద్దలు, పూజారి యూత్ సభ్యుడు, పిల్లలు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

## రాహుల్ జోడోయాత్రకు మద్దతుగా మానుకోటలో పాద యాత్ర



*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

రాహుల్ గాందీ చేపట్టిన బారత్ జోడో యాత్రకు మద్దతుగా మానుకోట జిల్లానాయకులు మాజీ జడ్‌పిటిసి జిన్నారెడ్డివెంకటేశ్వర్లు అద్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో పాద యాత్రను చేపట్టారు. రామన్నపేట కాలనీలో ప్రారంభమైన ఈ యాత్ర పట్టణంలోని ప్రదాన రహదారులగుండా సాగిన ఈ పాదయాత్రలో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ డిసిసి అద్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మాజీజడ్‌పిటిసి జిన్నా ె ండ్డి పద్మజా, మురళీనాయక్ ,వెంకట్ ,నీరుడుసురేష్, శంకర్‌నాయక్ ,సీతారాములు ,లింగాలవీరభద్రం, పోతురాజు, తేజావత్ శంకర్ ,బాలు, యుగందర్ ,గాడిపల్లి వెంకన్న, శ్రీదర్‌లు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర 10కిలోమీటర్లవరకు సాగి గోపాలస్వామి గుడి వద్ద ముగిసింది ,ఈ యాత్రలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్తలు బారిగా పాల్గొన్నారు.

# ప్రతికార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### భద్రాద్రి జడ్‌పి చైర్మన్ కోరం

*బయ్యారం అక్టోబర్ 21 ప్రభాతవార్త*

రెండు రోజులక్రితం బయ్యారం మండలంలోని కోటగడ్డగ్రామానికి చెందిన మెస్సు కిరణ్ పిడుగుపాటుతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో పిడుగుపాటుకు మృతి చెందిన కిషోర్ కుటుంబాన్ని శుక్రవారం పరమార్శించి అర్ధిక సహాయం అంద జేశారు. అపదలో ఉన్న ప్రతి కుటంబాన్ని అదుకుంటామని ,అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామి ఇచ్చాడు. అట్లనే మండలకేంద్రంలోని ముస్తాఫానగర్‌కు చెందిన షేక్ గార్ల సైదులు మృతి చెందగా అకుటంబాన్ని కూడా పరమార్శించి అర్ధిక సహాయం అందజేశారు. ప్రతికార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని అన్నారు. జడ్‌పి చైర్మన్ వెంట టిఆర్‌ఎస్ నాయకులు భూక్య ప్రవీణ్ రాసమల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, నందగిరి భద్రయ్య, బొబ్బిలి కిరణ్, చాగర్లముడి బాస్కర్ ,బొమ్మగాని శ్రీను, చల్లా సురేష్, దనసరి వీరభద్రం, సతీష్, బాలరాజు, ఎస్‌కె బాషా, చెరుకుపల్లి సర్సయ్య, బరిగెల ఉపేందర్ ,ఎస్‌కె జానీ, సర్పంచులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు, పక్కమ్మటి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిది వచ్చి మృతుల కుటుంబాలను



పరమార్శించి వెళ్లగా నేటికి యంపిగాని జిల్లా మంత్రిగాని మహబూబాబాద్ జడ్‌పి చైర్మన్‌గాని వచ్చి పరమార్శించలేదు. అయితే అందరికంటే ముందుగా పిడుగుపాటుకు మృతిచెందిన కిరణ్ కుటంబాన్ని మండల వైస్ యంపిపి తాత గణేష్ పరమార్శించి అకుటుంబానికి అర్ధికసహాయం అందజేశారు.




## నేడు ఐఎంఏ హాల్‌లో మెగా రక్తదాన శిబిరం

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 22వ తేదీ శనివారం నాడు ఉదయం 10.30 గంటలకు జిల్లా డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ఐఎంఏ హాల్‌లో కొత్తగూడెం సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ముష్కరుల దాడిలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏర్పాటు చేస్తున్న ఈ రక్తదాన కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మహాత్మునికి తీరని అవమానం

### -గాంధీ విగ్రహం ధ్వంసం

ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలకేంద్రంలోని పల్లెప్రకృతివనం వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున అటుగా వాకింగ్‌కు వెళుతూ స్థానికులు చూడగా మహాత్ముని విగ్రహం నుంచి తల వేరుగా పడి ఉండటాన్ని గమనించారు. కొంతకాలంగా పార్కులో అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, స్థానికుల నుంచి విమర్శలు సైతం రావడంతో దుండగులు పార్కులోకి ప్రవేశించి మద్యం సేవించి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మహాత్మగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి దుండగులను కఠినంగా శిక్షించాలని టిపిసిసి మెంబర్ మరియు జెడ్పీటీసీ సున్నం నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్జి తాండ్ర ప్రభాకర్‌రావు,పాలకుర్తి రత్నభూషనం, పుష్పాల హనుమంతురావు,కొదుమూరి గోపాల్, ములకలపల్లి ఉపసర్పంచ్ శనగపాటి అంజి,పద్దం బుజ్జి,చిలకపాటి చందర్‌రావు,బిక్కుమల వేణు,బండారు పొచాలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు సైతం కేసునమోదు చేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రావు

సుజాతనగర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



వ్యవసాయ కార్మిక సంఘం 3వ మండల మహాసభ తాటి సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో రానున్న రెండేళ్ల కాలంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు 600 ఇవ్వాలని, స్థలం ఉన్న చోట డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించాలని, చౌక దుకాణాల ద్వారా 14 రకాల వస్తువులు ఇవ్వాలని, భూమి పంచాలని కూలీ పెంచాలని మహాసభలో తీర్మానం చేశారు. ఈ మండల మహాసభలో ప్రధాన కార్యదర్శిగా సుజాతనగర్‌కు చెందిన గండమల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా సోలం నాగరత్నం, ఉపాధ్యక్షులు తాటి సావిత్రి, శారద, మురిపిటి నాగేష్, సిద్ద నరరేందర్, ఆకునూరి పద్మలు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:

మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పోలీస్ అమరవీరుల స్థూపానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం పోరాట చేసిన పోలీసుల త్యాగం మరువలేనిదని, వారి కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం అహర్నిశలు పోరాటం చేసి ప్రాణాలను త్యాగం చేసిన వారి సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ వీవీ రమణరెడ్డి, పోలీస్ అధికారులతో పాటు జెడ్పీవైస్ చైర్మన్



కంచర్ల చంద్రశేఖర్‌రావు, మండల కో ఆప్షన్ మెంబర్ జక్కుల సుందర్‌రావు, ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచ్‌లు బాదావత్ అనూష, పూనెం సంధ్య, భూక్యా పద్మ, ఎంపీటీసీలు కొల్లు పద్మ, తేజావత్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీలోని ప్రజలందరూ, భావితరాల వారికి గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15,28,29,31 వార్డుల్లో 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్; కమిషనర్ నవీన్‌కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు కనుకుంట్ల పార్వతి, దూడల బుచ్చయ్య, ఉర్ధుఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, దిశా కమిటీ మెంబర్లు పరంజ్యోతిరావు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాలికలు సమాజానికి మంచిపేరు తేవాలి : ఎస్సై

చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:

బాలికలు సమాజానికి మంచిపేరు తేవాలని చంద్రుగొండ ఎస్సై గొల్లపల్లి విజయలక్ష్మీ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చంద్రుగొండ హైస్కూల్‌లో బాలిక సాధికారత క్లబ్‌ను ఆమె ప్రారంభించారు. క్లబ్ చైర్మన్‌గా హెచ్ఎం ఆనంద్‌కుమార్ కన్వీనర్‌గా ఉమారాణి, 12 మంది బాలికలు, ఒక మహిళా కానిస్టేబుల్ సభ్యులుగా ఉంటారన్నారు. ఈ క్లబ్ మహిళా సమస్యలను చర్చించేందుకు టోల్‌ఫ్రీ నంబర్ల గురించి తెలిపేందుకు కౌన్సిలింగ్ సేవలను అందిస్తుందన్నారు. ఇదే రోజు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## శ్రీరాగాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాగా స్కూల్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సైబర్ భద్రతపై ఆన్‌లైన్ ట్రైనింగ్, ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. ఈ ఆన్‌లైన్ పరీక్ష ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రాజెక్టు సౌజన్యంతో నర్వహించారు. ఈ ఏడాది శ్రీరాగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆన్‌లైన్ పరీక్ష రాసి ప్రతిబ చాటారు. 8,9,10 తరగతుల విద్యార్థుల నుంచి మొత్తం 38 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 29 మంది సర్టిఫికెట్లు




పొందారు. వారిని త్రీటౌన్ సీఐ అబ్బయ్య పాల్గొని అవగాహన కల్పించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవిత, ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు, రాంబాబు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షులుగా బచ్చు వెంకటరమణ

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్21:

మండల కాంగ్రెస్ బీసీసెల్ నూతన అధ్యక్షులు బచ్చు వెంకటరమణకు భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ పొదెం వీరయ్య గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నూతన బీసీసెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు తుమ్మా రాంబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మండల పార్టీ అధ్యక్షునితో కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తూము పెద్దరాఘవులు, బేతం రామకృష్ణ, మచ్చా నర్సింహారావు, గుర్రం చెన్నయ్య, పద్దం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** మంచి ప్రగతి సాధించిన గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. శుక్రవారం జెడ్పీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డులకు ఏ విధంగా ధరఖాస్తులు చేయాలన్న అంశంపై కొత్తగూడెం డివిజన్ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. మనం చేస్తున్న సేవలకు లభించే గౌరవానికి గుర్తుగా ప్రతీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డుల్లో మన జిల్లా ఎక్కువ అవార్డులు సాధజంచి దేశ వ్యాప్తంగా సత్తా చాటాలని అన్నారు. ఈ అవార్డులు సాధనకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన పోర్టల్‌లో అడిగిన ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉందని, ఎంపీడీవోలు, ఎంపీవోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండి కార్యదర్శులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శులు పాల్గొన్నారు.





# బంగారుతెలంగాణ సాధన కోసం శ్రమిస్తున్న సీఎం

**జూలూరుపాడు, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ శ్రమిస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వినోభానగర్, గుండెపుడి, కాకర్ల, రాజారావుపేట, దండుమిట్టతండా, పాపకొల్లు, మాచినేనిపేట, రాజారావుపేట తదితర గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు.



న్యాయబద్దంగా రాష్ట్రానికి రావాల్సిన అభివృద్ధి నిధులు వాటాను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ కళావతి, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకట్‌రెడ్డి, పీఆర్ డీఈ సత్యనారాయణ, ఎంపీడీవో తాళ్లూరి రవి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఆర్‌అండ్‌బీ ఇంజనీర్ లక్‌నాయక్, ఎఫ్‌ఆర్‌వో ప్రసాద్‌రావు, చౌడం నరసింహారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ సమీపంలో క్రాకర్స్ షాపు ఏర్పాటు

**పాల్వంచ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలో రెండు పెట్రోల్ బంకుల సమీపంలో దీపావళి టపాసుల షాపులను ఏర్పాటు చేస్తున్నారని, వీటిని వెంటనే తొలగించాలని కోరుతూ పాల్వంచకు చెందిన వెల్లండి రాజేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చిన్న ప్రమాదం జరిగినా రెండు పెట్రోల్ బంకులు పక్కనే ఉండటం మూలంగా పెను ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని, వెంటనే ఈ షాపుల అనుమతులను రద్దు చేయాలని కోరారు. తమ రోడ్డుకు అవతలివైపు హెచ్‌పీ పెట్రోల్ బంక్ రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయని, ఈ క్రాకర్స్ షాపు ఇక్కడ ఏర్పాటు చేస్తే చిన్న అగ్ని ప్రమాదం వాటిల్లినా సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులకు మంటలు వ్యాప్తి చెంది పెను ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని, అదే విధంగా ఈ షాపులు అతి సమీపంలో 83కేవీ కరెంట్ వైర్‌లైన్ కూడా ఉందని, ఈ విషయాలను గమనించి ఇక్కడ ఏర్పాటు చేస్తున్న షాపులను తొలగించి ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.



ఇంటికి ఎడమ వైపున రిలయన్స్ పెట్రోల్ బంక్

# నాన్ ఎగ్జిక్యూటీవ్ రోస్టర్ రిజిష్టర్ తనిఖీ చేసిన బృందం

**కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జీఎం పర్సనల్ ఆనందరావు ఛాంబర్‌లో సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘ చీఫ్ లైజన్ ఆఫీసర్లు, తొమ్మిది మందితో కూడిన బృందం తనిఖీ చేశారు. నాన్ ఎగ్జిక్యూటీవ్ రోస్టర్ రిజిష్టర్‌ను సింగరేణి ప్రధాన కార్యాలయంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. జీఎం పర్సనల్ కుమార్‌రెడ్డి, ఏజీఎం పర్సనల్ దీక్షితులు, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, ఎస్సీ లైజన్ ఆఫీసర్లు మాలకొండయ్య, కలవల చంద్రశేఖర్‌రావు, జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కనుకుల తిరుపతి, ఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.



# మండల ఓబీసీ అధ్యక్షుడిగా సిరంగి

**చుంచుపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా సిరంగి శ్రీనివాసరావు నియమితులయ్యారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తుమ్మ రాంబాబు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో చుంచుపల్లి మండల ఓబీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు తన బాధ్యతను కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్తానని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, ఏలూరి రాజేష్‌కుమార్, కొప్పుల రమేష్, పోగుల రవి, లోగాని మురళి, కొండ వెంకన్న, చంద్రగిరి సత్యనారాయణ, చారిలు పాల్గొన్నారు.






# తడిపొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

**పాల్వంచ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**



పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023, ఎస్‌బీఎం 2.0, స్వచ్ఛతకి దో రంగ్, హరగిల సుఖానిలాలో భాగంగా శుక్రవారం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో వేస్ట్ టూ ఆర్ట్ పోటీలు కూడా నిర్వహిం చారు. ఈ పోటీల్లో పాల్వంచ పట్టణానికి సంబంధించిన స్కూల్ విద్యా ర్థులు, మహిళా సంఘాల వారు పాల్గొన్నారు. వారందరూ కూడా పొడి చెత్తతో కళాకృతులను తయారు చేసి వాటిని ప్రదర్శించారు. ఈ కళాకృ తులను మున్సిపల్ కమిషనర్ సందర్శించి వాటిలో ఉత్తమ వాటిని సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాన్ని అందించారు. మున్సిపల్ కమిషనర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా కిషోర్

**సుజాతనగర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా సుజాతనగర్ గ్రామానికి చెందిన చిట్లూరి కిషోర్‌ను నియమించారు. మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ సోమేశ్వర ఆలయంలో జిల్లా అధ్యక్షులుగా చారుగుండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ గగురువారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చిట్లూరి కిఓర్‌ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడితో పాటు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రేపాక వెంకన్న, కంచర్ల కామేశ్వరరావు, సుగ్గాల రామారావు, మిర్యాల రామకృష్ణ, మిర్యాల సత్యనారాయణ, అన్నవరపు పూర్ణచందర్‌రావు, సుగ్గాల జయప్రకాష్‌లు పాల్గొన్నారు.

# ప్రగతి స్కాలర్‌సిప్‌కు దరఖాస్తులు చేసుకోండి

**కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**



ఇంజనీరింగ్, డిప్లమా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రగతి స్కాలర్‌షిప్‌లకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌ఫాషా కోరారు. ప్రతిభావంతులైన బాలికల కోసం ఉన్నత సాంకేతిక విద్యను ప్రోత్సహించేందుకు గాను అఖిలభారత సాంకేతిక విద్యా మండలి ఇంజనీరింగ్, డిప్లమాలో మొదటి సంవత్సరం అడ్మీషన్ తీసుకున్న వారికి ఏడాదికి రూ.50 వేలు చొప్పున 3 సంవత్సరాలకు రూ.1.50 లక్షలు, ఇంజనీరింగ్ వారికి 4 సంవత్సరాలకు రూ.2 లక్షల చొప్పున ఆయా విద్యార్థినుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్కాలర్‌షిప్పులు పొదండానికి ఏడాదికి ఆదాయం రూ.8 లక్షల్లోపు కలిగి ఉండాలని, ఆదాయ ధృవీకరణ పత్రం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు, సంబంధిత కళాశాలల్లో చదువుతున్నట్లు అడ్మీషన్ నంబర్, స్టడీ సర్టిఫికేట్, ట్యూషన్ ఫీజు స్వీకరణ పత్రం, ఆధార్ నంబర్లతో అనుసంధానమైన సదరు విద్యార్థిని బ్యాంకు పాస్‌బుక్, ఆధార్‌కార్డు నకలు తీసుకొని ఈ నెల 31వ తేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఉపాధిహామీలో అక్రమాలే.. సక్రమాలు లేవు

**-ఓపెన్‌ఫోరం సాక్షిగా వెలుగులోకి నిజాలు**

**-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా..?**

**-ఉపాధిహామీ అవినీతిపై ముందేచెప్పిన 'వార్త'**



**ములకలపల్లి, అక్టోబర్ 21:** మండలవ్యాప్తంగా 2019 నుంచి 2022 వరకు నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలే కానీ ఎలాంటి సక్రమాలు లేవనే చెప్పవచ్చు. ఓపెన్ ఫోరం సాక్షిగా 20 పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు వెలుగుచూసినట్లు ఓపెన్‌ఫోరంలో నిగ్గుతేలింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ముందుగానే 'వార్త' దినపత్రికలో కథనాలు సైతం ప్రచురితం కాగా అవి అక్షరసత్యాలుగా మారాయి. 2019 నుంచి 2022 వరకు జరిగిన ఉపాధిహామీ పనులు మండలంలో 23కోట్ల మేరకు జరిగాయి. ఈ పనులకు సంబంధించి గత వారం రోజుల నుంచి సామాజిక తనిఖీ బృందం మండలంలోని 20 పంచాయతీల్లో 11 బృందాలుగా ఏర్పడి పూర్తిస్థాయిలో సామాజిక తనిఖీ చేసి నివేదికలు తయారుచేసి ఓపెన్‌ఫోరం సాక్షిగా నిజాలను వెలికితీశారు. రికవరీ, జరిమానాలు విధించారు. జగన్నాథపురం పంచాయతీలో రూ.10,21, 276, ములకలపల్లి పంచాయతీలో రూ.19, 0057, చాపరాలపల్లిలో 14,471, గుట్టగూడెంలో 4,003, కమలాపురంలో రూ.17,693, మాధారంలో 30,759, పాతగుండాలపాడులో రూ.10,517, రామ చంద్రాపురంలో రూ. 2002, పూసుగూడెంలో రూ.2,25,961, సీతాయిగూడెంలో రూ.32, 320, సీతారాం పురంలో రూ.22,825, తాళ్లపాయలో రూ. 1,51,201, మూకమా మిడిలో రూ.35,572, తిమ్మంపేటలో రూ.15, 709, చౌటిగూడెంలో రూ.41038, రాచన్నగూడెంలో రూ.33,788, ముత్యాలంపాడులో రూ.10,932, వీకే రామ వరం పంచాయతీలో రూ.1437 రికవరీ చేయగా పొగళ్లపల్లి పంచాయతీలో ఎలాంటి రికవరీ లేదు. ఇదిలా ఉండగా మొత్తం 20 పంచాయతీల్లో రూ.16,58,622 రివవరీలు చేయగా జరిమానాలు రూ.38వేల ఒకరూపాయి మాత్రమే జరిమానా వేశారు. ఈ ఓపెన్‌ఫోరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ సుబ్రమణ్యం,అంబుడ్స్‌మెన్ నాగ ప్రకాష్, సోషల్ ఆడిట్ ఏవీఎం అనూష, ఏవివో రమణ, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఎస్ఆర్‌పీ రమేష్,రాంబాబు ఆడిట్‌బృందం సభ్యులు పాల్గొన్నారు.ఏదిఏమైన ఇంతటి అవినీతికి కారకులలైన సంబందిత శాకాధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## రికవరీలు చేయలేకపోతే ఉద్యోగాల నుంచి తప్పుకోండి

**- ఏపీఎంలు, సీసీల పనితీరుపై కలెక్టర్ ఫైర్**



**కొత్తగూడెం, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:** తూతూ మంత్రపు విధులు నిర్వహణ వల్లనే సకాలంలో రికవరీలు చేయలేకపోతున్నామని, ఎందుకు రికవరీ చేయించలేకపోతున్నారని,... మీ వల్ల కాకపోతే ఉద్యోగం నుంచి తప్పుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాలు మంజూరు చేయడం ఎంత ముఖ్యమో, తిరిగి రికవరీ చేయడం అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. శుక్రవారం డీఆర్‌డీవో కార్యాలయంలో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు మంజూరు, రికవరీ తదితర విషయాలపై బ్యాంకర్లు, ఐకేపీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ రుణాలు రికవరీ తక్కువగా ఉన్న జూలూరుపాడు, చుంచుపల్లి, ముల్కలపల్లి, చర్ల, దమ్మపేట, అశ్వారావుపేట ఏపీఎంలకు, సీసీలకు వేతనాలు నిలుపుదల చేయాలని డీఆర్‌డీవోకు సూచించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ కూడా బాగా తగ్గించాలని, వచ్చేనెల 21వ తేదీన నిర్వహించే సమీక్షా సమావేశం వరకు రుణాలు రికవరీ శాతం పెరగాలని, అలా పెరగకపోతే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రుణాలు రికవరీకి బ్యాంకర్లతో కలిసి సంయుక్తంగా వన్‌టైం సెటిల్‌మెంట్ కార్యక్రమం నిర్వహించి రికవరీలను గణనీయంగా తగ్గించే విధంగా కార్యాచరణ తయారు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 14,819 స్వయం సహాయక సంఘాలకు రూ.510 కోట్లు వార్షిక రుణాలు మంజూరు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 5305 సంఘాలకు రూ.293 కోట్లు రుణాలు మంజూరు చేశామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరులో మన జిల్లా రాష్ట్రస్థాయిలో 7వ స్థానంలో ఉందని, స్త్రీ నిధి రుణాలు రూ.128 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.55 కోట్లు మంజూరు చేసి రాష్ట్రస్థాయిలో 6వ స్థానంలో ఉందని, రుణాలు మంజూరు చేసిన విధంగా తిరిగి రికవరీలు చేయాల్సిన బాధ్యత ఉందని, ఆశించిన స్థాయిలో రికవరీలు చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, ఎల్‌డీఎం రామిరెడ్డి, ఎస్‌బీఐ, ఏపీజీవీబీ , యూబీ బ్యాంకుల కంట్రోలర్లు, అడిషనల్ డీఆర్‌డీవో నీలేష్, స్త్రీ నిధి ఆర్ఎం సంపత్, అన్ని మండలాల ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

## అడవుల నరికివేతకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు

**: కలెక్టర్**

**కొత్తగూడెం, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:** అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు నరికిన చెట్లకు వెల నిర్ణయించి రికవరీ చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. పోడు సమస్య పరిష్కారానికి ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ముమ్మరంగా సర్వే ప్రక్రియ జరుగుతుందని, మరో పక్క నూతనంగా అడవులు నరికివేతకు చర్యలకు పాల్పడుతు న్నారని, అటువంటి వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులపై గతంలో జారీ చేసిన పోడుపట్టాలు కూడా రద్దు చేస్తున్నారని, ఈ చర్యలను ప్రభ్వు పరంగా చాలా సీరియస్‌గా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ భూములు ఆక్రమించేందుకు ప్రయత్నించినా , ప్లాంటేషన్‌లు ధ్వంసం చేసినా వారికి కఠిన చర్యలు తప్పవని చెప్పారు. అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులను ఏ మాత్రం ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. పోడు ధరఖాస్తులు స్వీకరణ ఆధారంగానే సర్వే ప్రక్రియ జరుగుతుందని, కొంత మంది అత్యాసకు పోయి నూతనంగా అడవులు నరికివేతకు పాల్పడుతున్నారని, నూతనంగా అడవుల ధ్వంసానికి పాల్పడొద్దని పలు మార్లు విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ జిల్లాలో అక్కడక్కడ అడవులు నరికివేత జరుగుతుందని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు నరికిన చెట్లకు ధర నిర్ణయించి వారి నుంచి రికవరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పోడు రైతులకు న్యాయం చేసేందుకే పోడు సర్వే



**- పోడురైతులకు హక్కు పత్రాలు అందించడమే ప్రభుత్వ సంకల్పం**

**- మణుగూరు మండలంలో పోడుభూముల సర్వేను పరిశీలించిన ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:** పోడురైతులకు న్యాయం చేసేందుకే సీఎం కేసీఆర్ పోడుసర్వే చేపట్టారని, అడవులపై ఆధారపడి జీవించేవారి మనుగడకు సహకరించాలని, పోడుసాగుచేసుకునే వారందరికీ హక్కు పత్రాలు ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పోడుభూముల సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోడు రైతుల సమస్యల శాశ్వతంగా పరిష్కరించే దిశగా పోడుభూముల సర్వే జరుగుతుందన్నారు. పోడుభూమి ఆధారంగా బతుకుతున్న రైతులను గుర్తించి పట్టాలివ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం కేసీఆర్ దళితబంధు మాదిరిగా పేద గిరిజనుల కోసం గిరిజనబంధు ప్రకటించడం ఎంతో సంతోషకరమని, ఈ పథకం ద్వారా గిరిజనుల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపనుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు రజిత, మచ్చా సమ్మక్క, సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**– రోడ్డు అభివృద్ధి పనులకు శంఖుస్థాన చేసిన ప్రభుత్వవిప్ రేగా**

మణుగూరు మండలం వైఎస్సార్‌నగర్‌లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం రూ.10లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు రజిత, మచ్చా సమ్మక్క, సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పనితీరుపట్ల డీఈవో అసహనం

**- తొలిమెట్టులో భాగంగా పాఠశాలల ఆకస్మిక తనిఖీ**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:** విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థుల్లో కనీస భాషా సామర్థ్యాలు లేకపోవడం పట్ల ఉపాధ్యాయుల పనితీరుపై డీఈవో సోమశేఖర శర్మ అసహనం వ్యక్తం చేశారు. గరీబ్‌పేట ప్రాథమిక పాఠశాల తనిఖీ సందర్భంలో డీఈవో ఉపాధ్యాయుల తీరుపై అసంతృప్తి, అసహణం వ్యక్తం చేసి వారిని మందలించారు. తొలిమెట్లు అమలులో నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెంలోని పాత కొత్తగూడెం పీఎస్, త్రీ ఇంక్లైన్ పీఎస్, గరీబ్‌పేట పీఎస్‌లను సందర్శించారు. విద్యార్థుళ కనీస సామర్థ్యాలు లేకపోవడం పట్ల ఉపాధ్యాయుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి పది రోజుల సమయం ఇచ్చారు. కనీస సామర్థ్యాలు సాధించకపోతే వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్‌లు ఉన్నారు.

# వెయ్యి ఎకరాల రామయ్య భూముల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాగా

**-అయోధ్య తరహాలో మరో పోరాటం దిశగా విహెచ్‌పి**
**-ఎండోమెంట్ అధికారులపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల దౌర్జన్యం**
**-భూములు కావాలంటే రాముడినే రమ్మను అంటూ ఎగతాళి**
**-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అండదండలతోనే కబ్జా బాగోతం**



భద్రాచలం ప్రభాతవార్త:
శ్రీరామ భక్తులు దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాద్రి శ్రీ రాములవారి ఆస్తులపై వైఎస్ఆర్‌సీపీ నాయకుల కన్ను పడిందని, వందల కోట్ల విలువచేసే భూములలో పాగా వేయడంతో అయోధ్య తరహాలో మరో పోరాటానికి విశ్వ హిందూ పరిషత్ సిద్ధం అయిందని, శుక్రవారం విహెచ్‌పి రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, విహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి శాలివాహన పండరా నాథ్, సహ కార్యదర్శి రాజేశ్వర రెడ్డి, రాష్ట్ర విహెచ్‌పి అర్చక పురోహిత ప్రముఖ ఒరుగంటి సురేష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో రామాలయం ఈఓ శివాజీ, ఏఈఓలు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ వద్దనుండి సమాచారం సేకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రామయ్య ఆస్తులు పరిరక్షణ కోసం విహెచ్‌పి పోరాటం చేస్తుందని, పోరాట విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామని అన్నారు.దాదాపు 916 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు దేవుడి పొలాల్లో రాబందుల్లా వాలిపోయారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారు. రాముడిని ఎగతాళి చేస్తూ భగవంతుడి భూములు కబ్జా చేయడమూ కాకుండా భూములు కావాలంటే రాముణ్ణే రమ్మంటూ దేవాదాయ ధర్మాదాయ అధిరారులపై దాడులకు పాల్పడుతున్నారు. శ్రీరాముడి భూములు కబ్జా చేస్తే మీకేంటి నష్టం..? దేవుడి ఆస్తులు కావాలనుకుంటే రాముడే స్వయంగా వచ్చి ఆడుగుతాడు మధ్యలో మీరెవరు..? అడగడానికి అంటూ రాముడిని ఎగతాళి చేస్తూ దుర్భాషలాడడం సమంజనం కాదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు భద్రాచలం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉండేది. అయితే 2014లో రాష్ట్రం విడిపోవడంతో ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. రాముల వారి మందిరం మాత్రం ఖమ్మం జిల్లాలోని మిగిలింది. కానీ భూములు మాత్రం ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళాయి. ఈ క్రమంలో ప్రస్తుతం భద్రాద్రి శ్రీరాములవారి భూములు ఉన్న ప్రాంతం ఆంధ్రలోని ఎటపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామాలు పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలిశాయి ఎటపాక మండలంలో 1 నుండి 101 సర్వే నెంబర్‌లో దాదాపు 980 ఎకరాల భద్రాచలం శ్రీరాముడి భూములు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ అనంతబాబు అండదండలతో వైఎస్సార్‌సీపీకి చెందిన యటపాకకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో రాముడు భూములు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవుడు భూములలో నిర్మాణాలు ఆపాలని అధికారులు వెళితే రాముడు లేడు దేవుడు లేడు .. తన భూములు కావాలనుకుంటే రాముడిననే వచ్చి అడగమను మధ్యలో మీరేవరు .. మీరు ఎందుకు వచ్చారు అంటూ ఎండోమెంట్ అధికారులను దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులకు సైతం దిగుతున్నారని ఆరోపించారు. ఇదంతా అక్కడి పాలకుల సహాయ సహాకారంతోనే జరుగుతున్నదని స్పష్టంగా చెప్పవచ్చునని మండిపడ్డారు. బహిరంగంగా భద్రాద్రి శ్రీరామచంద్రుడి ఆస్తులను దోచుకుంటున్న దొంగలను హిందూ సమాజం నిలదీయాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చింది. రాముల వారి ఆస్తులను పరిరక్షించేందుకు ధైర్యంగా నడుము కట్టి నడవాలని విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తి చేసింది. హిందువులంతా చైతన్యమైతే కబ్జాకోరుటు, దోపిడి దొంగలు తోకముడవక తప్పదని అని విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. అవసరమనుకుంటే ఈ విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చింది.






## 26వ డివిజన్‌లో నులిపురుగు నివారణ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర మేయర్**

కార్పొరేషన్ ప్రభాతవార్త ఖమ్మం
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 26వ డివిజన్ సుగ్గలవారి తోట నందు శుక్రవారం నులిపురుగు నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగు అనేవి పేగులనుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవటం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో సంవత్సరానికి రెండుసార్లు జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలలో మూడురోజుల పాటు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆల్‌బెండాజోల్ ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, ఆశావర్కర్ రమణ, సరిత, రాణి తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. దళిత బంధు పథకం ద్వారా దుమ్ముగూడెం మండలంలోని 17 మంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు కాగా .. అందులో 16 యూనిట్లను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య శుక్రవారం ప్రారంభించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద దళిత బంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లు జేసీబీ, బోలోరో వాహనాలు, ట్రాక్టర్, మినీ సూపర్‌మార్కెట్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళితుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి దళితులు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అన్నారు. దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీటీసీ మద్ది వనజ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, తోటమళ్ళ సంగీతరావు, పిలకా వెంకటరమణారెడ్డి, తెల్లం హరికృష్ణ, ఉబ్బా చంటి, సీరపు అప్పలరెడ్డి, వేమనరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తపాల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ పర్యవేక్షణ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
కేంద్ర, రాష్ట్ర తపాలా శాఖ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం భద్రాచలంలోని తపాలా సిబ్బంది మొత్తం స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా చారిత్రక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను తపాలా ఉద్యోగులు శుభ్రం చేశారు. అందులో భాగంగా శుక్రవారం రామాలయం, కళ్యాణ మండపం ప్రాంతాలలోని చెత్తను ఉద్యోగులు తొలగించారు. ఈ కార్యక్రమంలో సహాయ తపాలా అధికారి సుచేందర్, పోస్ట్ మాస్టర్ రామ్మోహనరావు, నాగ సురేష్, ప్రసాద రెడ్డి,



భాస్కరశాస్త్రి, శ్రీనివాస్, రామన్న, రమేష్ నాయక్, విజయ్ భూషన్, దుర్గా ప్రసాద్, గోపాల కృష్ణ, కొండ, ఆనంద గోపాల్, ఈశ్వర్, నాగేంద్ర రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో ఎప్ట్రోనిక్స్ నియామకాలు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థునులు ఎప్ట్రోనిక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మంగళగిరి వారు నిర్వహించిన ఉద్యోగ నియామకాలోన కళాశాలకు చెందిన 150 మంది హాజరయ్యారని, అందులో మొదటి రౌండ్‌లో 70 మంది, రెండవ రౌండ్‌కు 22 మంది అర్హత సాధించారని, ఫైనల్ రౌండ్ మంగళగిరిలోని ఎప్ట్రోనిక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంస్థలో జరగనున్నాయని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థిలను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోండి



**-డిసిసిబి చైర్మన్ కూరాకుల**

వైద్య విభాగం ఖమ్మం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:
నాణ్యతా ప్రమాణాలతో కూడిన జనరిక్ మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మేయర్ పునుకొల్లు నీరజ కోరారు. ఖమ్మం బస్‌డిపో రోడ్‌లోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా భవాని జనరిక్ మందుల దుకాణాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ మందుల కన్న జనరిక్ మందుల వినియోగం పరిమాణాన్ని బట్టి ఉపయోగించుకుంటే వ్యాధుల నివారణకు మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ బూడిగెం శ్రీనివాసరావు, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, జక్కుల లక్ష్మయ్య,మేకల సుగుణా రావు, స్పర్శ భాస్కర్, కమర్తపు మురళి, పాల్వంచ రామారావు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, బుర్రా ఉపేందర్ సాహు మిర్యాల నాగరాజు, పల్లెపొంగు విజయ్ కుమార్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.



## జిప్‌మార్ సంస్థలో డాక్టర్స్ అకడమి విద్యార్థికి మెడికల్ సీటు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



ఖమ్మంలోని ఎన్ఎస్‌పి కాలనీలోని డాక్టర్స్ అకాడమి విద్యార్థి రాఘవేంద్రకు ప్రతిష్టాత్మకమైన జిప్‌మార్ సంస్థలో ఎంబీబీఎస్ సీటు లభించింది. ప్రతి విద్యార్థి కలలుకనే జిప్‌మార్ సంస్థలో మొదటి రౌండ్ కౌన్సిలింగ్‌లోనే రాఘవేంద్రకు సీటు లభించడంతో జిల్లా ఖ్యాతి జాతీయ స్థాయిలో ఇనుమడింపచేసినట్లయింది. జిప్‌మార్‌లో సీటు సాధించిన రాఘవేంద్రను కళాశాల డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, భరణికుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది నీట్‌లో తమ అకాడమి విద్యార్థులు 49 మంది ప్రభుత్వ మెడికల్ కళాశాలల సీట్లు సొంతం చేసుకున్నారని, ఈ ఏడాది కూడా దాదాపు 70 మందికి ఎంబిబిఎస్ సీట్లు సాధించే అవకాశం ఉందని రాయల సతీష్‌బాబు తెలియజేశారు.




## బేస్‌వర్క్‌షాప్ ఉద్యోగులకు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ బేస్‌వర్క్‌షాప్ నందు టైర్ ఇన్‌ఫ్లేషన్ సేఫ్టీకేజ్ పరికరం తయారీ వృత్తి నైపుణ్యతా ప్రతిభను కనబరిచిన కార్మికులను, ఫోర్‌మెన్ ఇంజనీర్లను బేస్‌వర్క్‌షాప్ ఇన్‌చార్జి దాసరి రాజశేఖర్ గురువారం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇదేస్ఫూర్తితో పనిచేయాలని వారిని ప్రోత్స హించారు. సతీష్, మదనయ్య, వెంకటేశ్వరరావు, శేషగిరిరావు, కాపా శివాజీ, బి.సూర్యనారాయణ, షేక్‌మీరా, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:



ఆటోడ్రైవర్లకు రాష్ట్రప్రభుత్వం సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి వారి జీవితాలకు భరోసా కల్పించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎండీ.గౌస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరులో ఆటోడ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటోడ్రైవర్లంటే ప్రస్తుత సమాజంలో చులకనభావం ఏర్పడిందని, పోలీసులు, ఆర్టీఏ అధికారులతో అనేక అవస్తలుపడుతూ తమ బతుకుబండిని లాగుతున్నారన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడంవలన మోటార్‌రంగం వాహనడ్రైవర్లు, యజమానులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విధానాలకు 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల మందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, అధికసంఖ్యలో మోటార్‌వాహన డ్రైవర్లు, యజమానులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటోడ్రైవర్లు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు క్రీడాపోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:



మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల దినోత్స వం సందర్భంగా గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు పోలీసులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా వాలీబాల్, టగ్‌ఆఫ్‌వార్ పోటీలు నిర్వహించగా వాలీబాల్ పోటీల్లో అశ్వాపురం టీం ప్రథమస్థానం, మణుగూరు టీం ద్వితీయస్థానం అదేవిధంగా టగ్‌ఆఫ్‌వార్‌లో అశ్వాపురం టీం ప్రథమ, ఏడూళ్లబయ్యారం టీం ద్వితీయస్థానం సాధించినట్లు మణుగూరు సీఐ ముత్యం రమేష్ తెలిపారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించారు. మణుగూరు, ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం, కరకగూడెం పోలీస్‌స్టేషన్ల సీఐలు ముత్యం రమేష్, బి.రాజగోపాల్, శ్రీనివాస్‌లతోపాటు ఆయా స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- అన్నిరకాల మౌళిక వసతులకు అధిక ప్రాధాన్యత
- మణుగూరు మండలం మారుమూల వలస ఆదివాసీ గ్రామం రేగులగండిలో పర్యటించిన ప్రభుత్వవిప్ రేగా



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:
ఏజెన్సీలోని అన్ని ఆదివాసీ గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం మారుమల వలస ఆదివాసీ గ్రామం రేగులగండిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ప్రాథమిక పాఠశాల, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పరిశీలించారు. అక్కడి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అక్కడి నుంచే జిల్లా అధికారులతో మాట్లాడారు. అన్నిరకాల సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తులు వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఆయన ఈ నెల 26న ప్రత్యేకంగా రేగులగండి గ్రామానికి రేగావిష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటోను కొనుగోలు చేసి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏజెన్సీ గ్రామంలో మౌళికవసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టినట్లు అన్నిశాఖల అధికారులతో గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. త్వరలోనే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి పీవీకాలనీ నుంచి రేగులగండి వరకు విద్యుత్ సరఫరా చేసేలా కొత్తవిద్యుత్ లైను కోసం నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నానన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలు పరిష్కరించేలా చూస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు రజిత, మచ్చా సమ్మక్క, సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, టీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటికి..రెంటికి.. బయటికే



- పాఠశాలల్లో నిరుపయోగంగా మరుగుదొడ్లు
- నీటి వసతి కల్పించడం లేదు
- శుభ్రం చేసేవారు కరువు

కరకగూడెం,ప్రభాతవార్త:
ప్రభుత్వ విద్యా సంస్థల్లో మరుగు దొడ్లు తప్పని సరిగా ఉండాలని దేశ అత్యున్నత న్యాయ స్థానం జారీ చేసిన మార్గ దర్శకాలు బేఖాతరు అవుతున్నాయి.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్లు, మూత్ర శాలలు పరిస్థితి అధ్వానంగా ఉంది.చాలా చోట్ల ఎప్పుడో కట్టిన నిర్మాణాలు శిధిలావస్థకు చేరగా.. ఉన్నవి నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి.మన ఊరు మన బడి ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పినా..ఇప్పటికి చాలా చోట్ల పిల్లలు ఒంటికి.. రెంటికి.. బయటికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు బయటికి వెళ్లి వస్తున్నా.. ప్రాథమిక పాఠశాలల చిన్నారుల బాధలు వర్ణాణాతితంగ మారాయి.తాజాగా కరకగూడెం మండలం రేగళ్ల పాఠశాలలో మరుగుదొడ్లు లేవు విద్యార్థులు ఒంటికి, రెంటికి..వస్తే ఇంటికి,లేదంటే సమీపంలోని అడవిలోకి వెళ్లుతున్నారు. ఇప్పటికైనా సంభదిత అధికారులు వెంటనే మరుగుదొడ్లుతో పాటు నీటి సౌకర్యం కూడా ఎర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.




# మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భోజనవసతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:
మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేకంగా భోజన వసతి సదుపాయాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తనను కలిసేందుకు వచ్చే ప్రజలు, కార్యకర్తలకు



భోజన సదుపాయాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సృజన్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ మెయింటెనెన్స్ పనుల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలి



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్21:
భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు స్థానిక నిర్మాణ కార్మికులకే మెయింటెనెన్స్ పనుల్లో ఉపాధి కల్పించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 జాతీయ అధ్యక్షులు ఎం.ఏ.వజీర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో విద్యుత్‌సౌధ నందు జెన్కో డైరెక్టర్(ప్రాజెక్ట్స్) ఎం.సచ్చిదానందం, కమిషనర్ ఆఫ్ లేబర్ హైదరాబాద్ వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు రాము, రాధాకృష్ణ, సిద్దెల హుస్సేన్, వెంకటేశ్వర్లు, వి.ప్రసాద్, రాజమనోహర్, రఫీ, రామ్‌చందర్, ప్రసాద్, భరత్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని వినతి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

మున్సిపల్ రంగంలో చాలీచాలని వేతనాలతో పస్తుటుంటూ పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లెందు పురపాలక సంఘం వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కమీషనర్ అంకుషావలికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ వర్తింప చేస్తూ జీవో నెంబర్ 4



విడుదల చేసిందని, 11వ పీఆర్సీ విడుదైన నాటి నుంచి మున్సిపల్ కార్మికులు పొందుతున్న వేతనంపై 30 శాతం పిట్‌మెంట్ మూడు వేలు పెంచి చెల్లిస్తున్నారని తెలిపారు. పీఆర్సీ విడుదల జీవో నెంబర్ 4 విడుదల అయిన నాటికి 7 నెలల ఏరియర్‌స రూపంలో కార్మికులకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని, అట్టి ఏరియర్స్ సంవత్సరం కావస్తున్నా, నేటికి ఎందుకు చెల్లించడం లేదని వారు ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న జీతాల వలే మన ప్రభుత్వం కూడా మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వాటర్ సప్లయ్, పంపు ఆపరేటర్లు, డ్రైవర్లు, ఎలక్ట్రీకల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాల్లోని నైపుణ్యత కలిగిన కార్మికులకు టెక్నికల్ జీతాలు చెల్లించాలని కోరారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకుపెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని లేదంటే దశలవారిగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ ఇల్లెందు డివిజన్ అధ్యక్షులు మోజెస్, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు వెంకటేశ్వర్లు, బి.ఎస్.ఆర్.సత్యం, రామకృష్ణ, వల్లాల రాజమొగిలి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శ్యామ్, రవి, రాకేష్‌లు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

**గుండాల, అక్టోబరు 21 ప్రభాతవార్త :**

మండలంలో గ్రామగ్రామాన, పల్లెపల్లెలో అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా రాష్ట్ర నాయకులు ఇల్లెందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి మాచర్ల సత్యంలు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబరు 1 నుండి 7 వరకు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించా లన్నారు. అమరవీరుల వారోత్స వాలలో భాగంగా 1న మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన ప్రజా ఉద్యమంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యం చేత బూటకపు ఎన్‌కౌంటర్లు, ఇతర గ్రూపు ఘర్షనల్లో, అనారోగ్యంతో రామనర్సయ్య, దొరన్న, ఎల్లన్న, బాటన్న, మురళి, లింగన్న తదితర అనేక మంది నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం తమ ప్రాణాలు అర్పించారని కొనియాడారు. దేశంలో బిజేపీ, రాష్ట్రంలో టిఆర్‌యస్ పభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ప్రశ్నించారు. అమరవీరుల ఆశయం కోసం నిర్వహిస్తున్న సంస్మరణ సభకు




పార్టీ అధినాయకత్వం పాల్గొంటుందని ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్‌డిఎల్‌సి కార్యదర్శి ఈసం శంకరన్న, డివిజన్ నాయకులు కోమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, ఈసం చంద్రయ్య, తెల్లం రాజు, బొర్ర వెంకన్న, కుమార్, కృష్ణ, మంగయ్య, జగన్, గణేశ్, సింగన్న తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థినికి లాప్‌టాప్ వితరణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

మునుగోడు నియోజకవర్గంలోని కొంపల్లి గ్రామ పంచాయతీలో దళిత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా దళిత కాలనీలో నివాసముండే చదువులో ప్రతిభ కనబరిస్తున్న నిరుపేత విద్యార్థిని జీడిమెట్ల పావనికి ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు ఉన్నత విద్య నిమిత్తం లాప్‌టాప్ బహుకరించారు. లాబ్‌టాప్‌ను ఎమ్మెల్సీ తాత మధుసూదన్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమత్ సిండే, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజ్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్‌లు ఎమ్మెల్యే దంపతుల కుమార్తె రుద్ర భారతి ప్రియ పేరు మీద లాప్‌టాప్ వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు తాత గణేష్,



పరుచూరి వెంకటేశ్వరరావు, యలమద్ది రవి, గిన్నారపు రాజేష్, బొమ్మెర్ల వరప్రసాద్, గుండా శ్రీకాంత్, పానుగంటి రాధాకృష్ణ, కాలె ప్రసాదరావు, తోట కొండలరావులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు

**మరిపెడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మరిపెడ సిఐ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సెల్‌ఫోన్ టవర్ బ్యాటరీల దొంగల ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మరిపెడ సిఐ పవన్ తన సిబ్బందితో ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదాఇపైన ఉన్న రాజీవ్ సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక ఆటో అనుమానాస్పదంగా కనిపించగా ఆపి తనిఖీ చేయగా అందులో సెల్‌ఫోన్ టవర్ బ్యాటరీలు 59, 150 కేజీల కేబుల్స్, 14 మాడ్యూల్స్, 6 జంపర్లు ఉన్నాయన్నారు. వీటి విలువ సుమారు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆటోను స్వాధీనపర్చుకొని అందుకు బాధ్యులైన సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిరాల గ్రామానికి చెందిన భూక్యా శంకర్, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సోలీపురం



గ్రామానికి చెందిన ఎర్రనాగుల బాలాజీ, అదే గ్రామానికి చెందిన హవతి వెంకన్న, బానోత్ సేవా (శివ), హలావత్ సోమ్లా, నునావత్ అశోక్‌లను పట్టుకొని రిమాండుకు తరలించనున్నట్లు వారు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ సాగర్, ఎస్సైలు పవన్ కుమార్, జి. సంతోష్, పోలీస్ సిబ్బందిని, డిఎస్పీ రఘు అభినందించారు.




## లారీ ఓనర్స్ ఆత్మీయ సమ్మేళనంపై మంత్రితో చర్చ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి ఈనెల 22న జరిగే తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ ఆత్మీయ సమ్మేళనం గురించి చర్చించారు. లారీ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సింగిల్ పర్మిట్, గ్రీన్ ట్యాక్స్, తై బజార్, ఓవర్‌లోడ్, డ్రైవర్ లైసెన్సు రద్దు చేయకుండా ఉండే విధంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర లారీ ఓనర్స్, ఇల్లెందు, కోయగూడెం లారీ ఓనర్స్ తరుపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమద్ది రవి పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందులో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 22న ఇల్లెందు పోలీస్ స్టేషన్లో ఇల్లెందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎస్‌పి రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ముష్కరుల దాడిలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏర్పాటు చేస్తున్న రక్తదాన కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, ఇల్లెందు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డీఎస్‌పి విజ్ఞప్తి చేశారు.

## జోనల్ క్రీడల్లో సుదిమళ్ల గురుకులం ప్రతిభ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఈనెల 17,18,19 తేదీల్లో భద్రాచలం గిరిజన సంక్షేమ కళాశాలలో జోనల్ స్థాయి క్రీడలు జరిగాయి. ఈ క్రీడల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ జిల్లాలకు చెందిన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సుదిమళ్ల గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని పలు ఆటలలో విజేతలుగా బహుమతులు గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుణకుమారి తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన పీడీలు మాధవి, వెంకటమ్మ, పీఈటి రాధలను ఆమె అభినందించారు. అండర్ 14లో రిలే 4న100 మీటర్లు, బాల్ బ్యాడ్మింటర్ ప్రథమ, రిలే 4న100 మీటర్లులో ద్వితీయ, షాట్‌పుట్‌లో పి.తులసి ద్వితీయ స్థానం పొందారు. అండర్ 17 విభాగంలో హాకీ, బాల్ బ్యాడ్మింటన్, రిలే 4న100 మీటర్లు ప్రథమ స్థానం, డిస్కస్‌త్రోలో పి.సుభద్ర ప్రథమ, క్యారమ్స్, రిలే 4న100 మీటర్లలో ద్వితీయ, 400 మీటర్ల అథెటిక్స్‌లో ప్రథమ స్థానాలను సాధించారు. అండర్ 19 విభాగంలో వాలీబాల్ ప్రథమ, కబడ్డీ ద్వితీయ, హైజెంప్‌లో కె.సౌజన్య ప్రథమ, షాట్‌పుట్‌లో కె.పల్లవి ప్రథమ, లాంగ్‌జంప్‌లో కె.సౌజన్య ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. శుక్రవారం ఇల్లెందు మున్సిపల్ కమీషనర్ అంకుషావలికి వినతి పత్రం అందజేశారు. టీపీఎండబ్ల్యూయూ జిఆల్ల కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి మాట్లాడుతూ రాష్ట్రంలో 13 కర్పోరేషన్లలో 128 మున్సిపాలిటీలలో సుమారుగా 60 వేల మంది కార్మికులు శానిటేషన్, ఇతర పనులు చేస్తున్నారని వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ.15,600 మాత్రమే చెల్లిస్తున్నారని, మున్సిపల్ కార్మికుల శ్రమకు విలువ కట్టలేనిదని, కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాయం వెంకటేశ్వర్లు, సాంబ, వేముల గురునాథం, నాయిని కృష్ణ, భూలక్ష్మి, సంధ్య, ఉమ, సుధాకర్, రఫి, రాజు పాల్గొన్నారు.

# దేశాన్ని కులం, మతం పేరుతో విభజించి రాజకీయం చేస్తున్న బిజెపి

**- బిజెపి కుట్రలను తిప్పి కొట్టడమే భారత్ జోడో యాత్ర లక్ష్యం**
**- రాహుల్‌కు మద్దతిద్దాం -కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్**

*మహబూబాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

దేశంలో విచ్ఛిన్నకరమైన శక్తులు పెంచి పోషిస్తున్నాయని దేశాన్ని కుల, మత ప్రాంతాల వారిగా విభజించి రాజకీయం ప్రయోజనం పొందాలని బిజెపి చూస్తుందని భారత్ జోడో యాత్ర కోఆర్డినేటర్, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ సమైక్యత పెంచడం కోసం భారత్ జోడో యాత్రను చేపట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి ఒక త్రాటిపైకి తీసుకువచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుండి ప్రారంభమైన పాదయాత్ర ఈ నెల 23న తెలంగాణ రాష్ట్రంలో మక్తల్ నియోజక వర్గంలో ప్రారంభమవుతుందన్నారు. 13 రోజుల పాటు సాగనున్న యాత్ర జుక్కల్ నియోజక వర్గంలోని మద్నూరులో ముగుస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సానుభూతి పరులు, ప్రజలు నవంబర్ 1వ తేదీన భారత్ జోడో యాత్రలో హైద్రాబాద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి, డా॥ భూక్యా మురళీ నాయక్, పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు, ప్రసాద్, భూక్యా శ్రీనివాస్, సత్యమనోరమ, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

....... భారత్ జోడో యాత్రకు మద్దతు

ఈ నెల 23న రాహుల్ గాంధీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి వస్తున్న సందర్భంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో రాహుల్ గాంధీ బొమ్మతో ముద్రించిన దుస్తులు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి భారత్ జోడో యాత్ర కోఆర్డినేటర్ పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నా సీతారాములు, లింగాల వీరభద్రం, గాడిపల్లి వెంకన్న, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకట స్వామి, తిప్పర్తి శ్రీధర్, ఎండి అరుణ్, శంకర్ నాయక్, పుణ్యపుర్తి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త*

ములకలపల్లి మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల ఆర్యవైశ్య సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ో దర్నా, ర్యాలీ నిర్వహించి తహాశీల్దార్, యస్.ఐ లకు విగ్రహాలు ధ్వంసం చేసినవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలంటూ వినతిపత్రాలు సమర్పించారు. జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని, గత కొన్ని రోజుల క్రితం ఖమ్మం జిల్లా గోగినేనిపల్లి గ్రామ ప్రాథమికపాఠశాలలో ఇటువంటి దుశ్చర్యకు పాల్పడ్డారని, గాంధీ విగ్రహాలను టార్గెట్ చేస్తూ దుండగులు మహాత్ముని విగ్రహాలనుధ్వంసం చేస్తున్నారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా నిందితులను కఠినంగా శిక్షించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు,ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, శీతయ్య, శ్రీను, గుప్తా పాల్గొన్నారు.

## తరగతుల తరలింపు ప్రక్రియ విరమించాలి



*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

ప్రాథమికోన్నత పాఠశాల తరగతులు తరలింపు ప్రక్రియను విరమించాలని టిఎస్‌యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎస్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఎం కృష్ణారావు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ పరిశీలన, పాఠశాలల సందర్శన సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ యుపి సెక్షన్‌లు రద్దుపరచి ఆ విద్యార్థులను హైస్కూల్‌కి పంపండి అని హెచ్ఎంలకు నోటీస్‌లు జారీ చేయడం, యుపి స్టాఫ్ అందర్ని హైస్కూల్‌కి పంపండి అని చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏజెన్సీలో ఇప్పటికీ వేల పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని భర్తీచేయకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరంచేస్తున్నారన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా హైస్కూల్ స్థాయిలో మెరుగైన ఫలితాలు రావాలి అంటే ఏ విధంగా వస్తాయని అన్నారు. యుపి స్థాయిలో 6,7,8 తరగతుల తరలింపు ప్రక్రియను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రావెల్లి రమేష్ కుమార్, టి వీరేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, కె హరినాద్, రాంబాబు, విజయలక్ష్మి, సురేష్, శ్రీనివాస్, సుబ్బారావు, మధు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మెచ్చాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌కుమార్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దమ్మపేట మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో మెచ్చాను కలుసుకున్న ఎస్ఐ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా మెచ్చా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రామన్నగూడెంలో ఆరోగ్య సమావేశం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవల్లి పిహెచ్‌సి పరిధిలో గల రామన్నగూడెం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన సమావేశం నిర్వహించారు. సూపర్‌వైజర్ దుర్గమ్మ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

ఊట్లపల్లిలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి స్థానిక తహశీల్దార్ చల్లా ప్రసాద్‌కు శుక్రవారం వినిపత్రం అందజేశారు. పంచాయతీ పరిధిలోని గంగారం, వాగొడ్డుగూడెం, పాపిడిగూడెం గ్రామాలలో సుమారు 300కుపైగా రేషన్ కార్డుదారులు ఉన్నారని మేమంతా 7కి.మీటర్‌ల దూరంలో ఉన్న అశ్వారావుపేటకు వెళ్ళాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని కావున బయోమెట్రిక్ విధానం వలన మా గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు.

## పేటలో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ




*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస స్టేషన్ నుండి ప్రధాన సెంటర్‌లో ఎస్ఐలు బి రాజేష్ కుమార్, కిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్‌ల తనిఖీ



*దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్ శుక్రవారం దళితబంధు యూనిట్‌లను తనిఖీ చేశారు. దళితబంధు పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి అగుటకు మంచి అవకాశం ఉందని కావున వీటిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంతవరకూ దుకాణాల ఏర్పాటు వలన వ్యాపారం ఏలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను పరిశీలించారు. మొక్కల సంరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, కార్యదర్శి వేణు పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో చోరీ



*దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలోని మందలపల్లి రోడ్‌లో గల ఓ మద్యం దుకాణంలో చోరీ జరిగింది. స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన గల వెంకటేశ్వర వైన్స్ దుకాణంలో తాళాలు పగులగొట్టి దుకాణంలో గల 64కేసుల మద్యంను ఎత్తుకెళ్ళినట్లు గుర్తించారు. దుకాణ నిర్వాహకులు గురువారం రాత్రి 9గంటలకు షాప్ మూసి వేసి వెళ్ళగా అర్ధరాత్రి సమయంలో దుకాణానికి గల సిసి కెమేరాలను పనిచేయకుండా చేసి షెట్టర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించిన దొంగలు మద్యం సీశాలను ఎత్తుకెళ్ళారు. వీటి విలువ సుమారు రూ.5లక్షలు ఉంటుందని నిర్వాహకలు చెబుతున్నారు. కాగా అశ్వారావుపేట సిఐ బాలకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ద్వారా తనిఖీలు చేశారు.

## విద్యతోనే లక్ష్యాన్ని సాధించవచ్చు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

విద్యార్థులు తమ తల్లిదండ్రులను గౌరవిస్తూ నేర్చుకున్న విద్యతోనే తాము ఎంచుకున్న లక్షా ్యలను సాధించవచ్చని ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు అన్నారు. కారేపల్లిలోని కెజిబివి విద్యాలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులను పంపిణీ చేసారు. సంఘ మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి గురువుల వద్ద శ్రద్ధ భక్తితో నేర్చుకున్న విద్యతోనే ఎంతో మంది ఉన్నత స్తానం పొందారన్నారు. నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణా పూరితమైన విద్య సన్మార్గంలో ఉండేలా చేస్తుందన్నారు. తల్లిదండ్రులను ప్రథమ దైవంగా భావించి నిత్యం పూజించాలని కోరారు నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన బాగుందని తెలిపారు. పది, ఇతర పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించిన వారికి సంఘం తరుపున సన్మానించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషలాపీసర్ ఝాన్సీ



సౌజన్య, మిట్టపల్లి రవి, కె లక్ష్మీనారాయణ, మృత్యుంజయ గుప్తా, మండల నాయకులు బావనాశి గణేష్, కాటేపల్లి కార్తీ_క్, చిన్న శ్రీనివాసరావు, ఎర్రా చక్రపాణి, నరసింహారావు, మాధవరావు, ఒరుగంటి రంగనాద్, రాజు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి పంటలను కాపాడాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సాగు చేసిన పంటలను కోతుల బెడద నుండి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేసారు. కారేపల్లిలో శుక్రవారం సిపిఎం మండల కమిటీ శాఖా కార్యదర్శుల సమావేశం తలారి దేవప్రకాష్ ఆధ్వర ్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయరన మాట్లాడుతూ మండలంలో సాగు చేస్తున్న పత్తి, మిరప, కూరగాయల పంటలు చేతికందే సమయంలో కోతుల దాడితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అధిక వర్షాలు, కోతుల బెడదతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అదేవిధంగా నిజమైన పోడు సాగుదారులకు న్యాయం జరిగే విధంగా హక్కు పత్రాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సభ్యులు



కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, దారావత్ సైదులు, ముళ్ల ఏకాంబరం, పాపిని నాగేశ్వరరావు, పెంటయ ్య, దారావత్ రవి, సూరపాక సర్వయ్య, చిన్న సైదులు, రత్నం పాల్గొన్నారు.

# యాదవ, కురుమల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

*వైరా,అక్టోబర్21,ప్రభాతవార్త:*

యాదవ, కురుమల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. వైరాలోని మార్కెట్‌యార్డ్‌లో మండల యాదవ, కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి మార్కెట్‌యార్డ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, తెలంగాణ రాష్ట్ర



గొర్రెల, మేకల ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో మార్పు చేసి నగదు బదిలీ నల్గొండ, భువనగిరి జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేసి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయాలని కోరారు. అదేవిధంగా ఈ నెల23న ఖమ్మంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎంపిపి గోసు మధు,వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, తాటిపూడి మాజీ ఉప సర్పంచ్ అల్లిక కాటన్‌రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తోటకూర వీరబాబు, స్నానాల లక్ష్మీపురం సర్పంచ్ ఇమ్మడి రామారావు, జవ్వాజి కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ కొవ్వుత్తుల ర్యాలీ

*వైరా,అక్టోబర్21,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వైరా పోలీస్‌స్టేషన్‌లో కొవ్వుత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. అక్టోబర్21న దేశం కోసం, సమాజం కోసం తమ జీవితాలను పనంగా పెట్టి ప్రాణాలు అర్పించిన మహోన్నత పోలీస్ త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ వారిని గుర్తు చేసుకున్నారు. రిజర్వ్ దళానికి చెందిన పది మంది జవాన్లు విధి నిర్వహణలో వీరమరణం పొందిన జవాన్లకు ఆత్మశాంతి కోసం వైరా పోలీస్‌స్టేషన్‌లో కొవ్వుత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వర రావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, కొణతాలపల్లి సుబ్బారావు, పెనుగొండ ఉపేందర్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, కాటేపల్లి



రామకృష్ణ, అబ్బూరి రమేష్, మరికంటి గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పోలీసులు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కారేపల్లిలో సిఐ ఆరీఫ్ ఆలీఖాన్ , ఎస్ఐ కుశకుమార్ ఆధ్వర ్యంలో పోలీసు సిబ్బంది పోలీస్‌స్టేషన్‌నుండి బస్టాండ్‌సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. శాంతిబద్రతల పరిరక్షణే ధ్యేయంగా సమాజ శ్రేయస్సు కోసం విదులు నిర్వహిస్తూ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మృతి చెందిన



పోలీసుల త్యాగాలు మరువలేనివన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు నిర్వహిస్తున్న బాద్యత మరువలేనిదన్నారు.

## ముచ్చర్లలో సైడ్ కాల్వలు ఏర్పాటు

*కామేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాయ్ లూసీ ఆద్వర్యంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సైడ్ కాల్వలు శుక్రవారం



తీయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## దేవాలయ నిర్మాణపు పనులను పరిశీలించిన మల్లిబాబు



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

కారేపల్లిలో గంగమ్మతల్లి అమ్మవారి దేవాలయ నిర్మాణపనులను శుక్రవారం యాదవ సంఘ రాష్ట్ర నాయకులు మల్లిబాబు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు ఒడ్డున అమ్మవారి దేవాలయం నిర్మిస్తున్నందుకు కమిటికి ధన్యవాదాలు తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టిన కమిటి పూర్తిసా_యిలో పనులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పాలక కోటయ్య, మేకల మల్లయ్య, పాల వెంకన్న, ఇమ్మడి సీతారాములు, అడ్డగోడ అయిలయ్య, కేతిమాల శ్రీను, చెవుల లక్ష్మీనారాయణ, ఎం రాము, జంగా వెంకన్న, ప్రముఖ వ్యాపారి రవి యాదవ్, యాకయ్య, జాల సాంబ, చిన్న కోటయ్య, రాములు ,మేకల కుమార్ పాల్గొన్నారు

## మందుల పంపిణీని పరిశీలించిన ఆరోగ్య సంస్థబృందం



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

మండల వ్యాప్తంగా జరుగుతున్న ఫైలేరియా మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్త పరిశీలకులు గియాజ్ ఆకస్మిక తనిఖీ చేసారు. శుక్రవారం కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని సరస్వతీ విద్యాలయం, కారేపల్లిలోని పలు పాఠశాలలను గాజులతండా, సామ్యా తండా,గుట్టకింద గుంపు గ్రామాలలో మందుల పంపిణీ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మందులను మింగించే విదానం, ప్రజలకు కలిగించే అవగాహనను ఆరా తీసారు. ప్రతి ఒక్కరు బోదకాలు నివారణకు మందులు వాడాలని సూచన చేసారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలకుల వెంట మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21*

గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తాహాశీల్దార్ కోట రవికుమార్ ఆధ్వర ్యంలో వినతిపత్రం అందజేసారు. కారేపల్లి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం జిల్లా కన్వీనర్ కల్తీ రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గ్రామాల సమస్యలు పరిషా ్కరం కావటం లేదన్నారు. పేదలు పేదరికంలోనే మగ్గుతున్నారని ఉన్నవారికే ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆరోపించారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్ ఎన్నికల వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, కుంజా వెంకన్న, రామకోటయ ్య, చింతా కిరణ్, ఈసం హరికృష్ణ,రజని పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో వైభవంగా అయ్యప్పల పడిపూజ



**కల్లూరు,అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీ పరిధిలో శుక్రవారం అయ్యప్ప పడిపూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. కల్లూరు గ్రామానికి చెందిన గురుస్వామి



రాధాకృష్ణన్ అయ్యర్ ఆధ్వర్యంలో బందెల భాస్కర్ సత్య, బందెల రాజా తదితరులు హాజరై కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్యలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అయ్యప్పలు మునిగంటి పుల్లారావు స్వామి, బుర్రి వెంకట రామయ్య స్వామి, శివలీల కృష్ణ స్వామి తదితరులు ఆలపించిన అయ్యప్పస్వామి వారి పాటలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నున్నా ధర్మయ్య స్వామి, పెద్దబోయిన శ్రీను స్వామి, మాదిశెట్టి విజయస్వామి, వంగల శ్రీనుస్వామి, సాయిన్ని రవి స్వామి, వేణు స్వామి, పుచ్చా శ్రీను స్వామి, పైళ్ళ కిట్టయ్య స్వామి, నరేష్ స్వామి, లాలయ్య స్వామి, సంటు స్వామి, బొబ్బిలి నాగేశ్వరరావు, రాధాకృష్ణమూర్తిస్వామి, బందెల సత్య మాణిక్యాలరావు, కాకిత రామారావు, సాయిన రామారావు, పురం వెంకటేశ్వరరావు, పెద్దబోయిన వెంకీ, కాకితపు శ్రీనివాసరావు,



మరీదు మురళీస్వామి, నీలం కృష్ణయ్యస్వామి, మైలసు రాంబాబుస్వామి, పోలోజు కనకాచారి స్వామి, శ్రీను స్వామి తమ వంతు సహకారాన్ని అందించారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు:బొంతు

**పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

కార్పోరేట్ శక్తులకు తలొగ్గి, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. లంకపల్లి గ్రామంలో శుక్రవారం రైతు సంఘం ఆరవ మండల మహాసభ రైతు సంఘం నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కౌలు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కౌలు రైతులు



ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బ్యాంక్ ఋణాలు అందక ప్రైవేట్ అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేయడం వలన కౌలు రైతులు దివాళ తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా మండల రైతు సంఘం నూతన కమిటిని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, చిలకా రామచంద్రుడు తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుల చలమాల విఠల్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

# వరి, ప్రత్తి, మిర్చి పంటలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**కల్లూరు,అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నకోరుకొండి, లింగాల, పాయ్‌పూర్ గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల, కెవికె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ హేమంత్‌కుమార్, డాక్టర్ రవికుమార్, చైతన్య, ఫణిశ్రీ తదితరులు శుక్రవారం వరి, ప్రత్తి, మిర్చి పంటలను సందర్శించారు. ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టిరియా, ఆకు ఎండు తెగులు, మిర్చిలో కొమ్మ కుళ్ళు తెగులు, ప్రత్తిలో రసం పీల్చే పురుగులు, బ్యాక్టిరియా ఆకు మచ్చ తెగులు, తలమాడు, కాయ కుళ్ళు, పోషకాల లోపాలను గుర్తించి తగు నివారణ చర్యలు చేపట్టవల్సిందిగా రైతులకు సూచించారు. అదే విధంగా బ్యాక్టిరియా ఆకు ఎండు తెగులను తట్టుకునే వరి వంగడం ధన్ - 53ను కెవికె. శాస్త్రవేత్తలతో పరిశీలించారు. అదే విధంగా సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు చేసిన పంటల నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి యం. రూప, వ్యవసాయ విస్తరణ అధికారులు కె. నరేష్, కె. వెంకటేష్, ఎస్‌కె. హుస్సేన్, యం. పవన్ కళ్యాణ్, చిన్నకోరుకొండి సర్పంచ్ నామా రాధమ్మ, రైతులు దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని



సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు, నామ వెంకటేశ్వరరావు, రావూరి అంజయ్య, మద్దినేని లోకేశ్వరరావు పాల్గొన్నారు.

## క్రాకర్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**

కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో దీపావళి సందర్భంగా కాపుకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫైర్‌వర్క్‌షాపును ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీలు ప్రారంభించారు. కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి షాపులను ప్రారంభించారు. దీపావళి పండుగ ప్రతీ ఇంట్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అతి తక్కువ ధరలకే సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా కాపు కృష్ణ ఫైర్‌వర్క్‌షాపును అందుబాటులోకి ఉంచారని, ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ బాణసంచా కాల్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, వేల్పుల దామోదర్ యాదవ్, కోలాపురి ధర్మారాజు, పరమేష్ యాదవ్, ప్రసాద్‌బాబు, కాపు జినీత్, బత్తుల వీరయ్య, సంపు, సూరిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## లంకపల్లిలో హెచ్‌ఐవిపై అవగాహన సదస్సు



**పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ప్రజలు అన్ని రకాల వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, హెచ్‌ఐవి అనేది అంటు వ్యాధి కాదని, హెచ్‌ఐవికి భయపడాల్సిన అవసరం లేదని చైల్డ్ ఇండియా లింక్ వర్కర్స్ సూపర్‌వైజర్ మధు బాబు అన్నారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ ఆధ్వర్యంలో లంకపల్లిలో హెచ్‌ఐవి, క్షయపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయం వెంకటేశ్వరరావు, లింక్ వర్కర్ రవి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 21**

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర ్యంలో రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్ీ ్ట అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస అధ్యక్షులు కాపా సుధాకర్, ఎర్రి కృష్ణారావు, తాళ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల వెంకటేశ్వర్లు, భూక్యా అంజయ్య, రవీంద్ర, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల వ్యాపారికి గొడుగు వితరణ



**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 21**

తల్లాడలో పండ్ల వ్యాపారం చేసే మాణిక్యమ్మకు లయన్స్‌క్లబ్ బాధ్యులు నంబూరి మధు దాతృత్వంతో గొడుగును అందజేసారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి నగేష , అనుమోలు సర్వేశ్వరరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, నంబూరి కనకదుర్గా ప్రసాద్, శ్రీనివాసురావు బాబు, పసుమర్తి మురళి, కాశీ విశ్వనాథం, రామకృష్ణ, వేమిశెట్టి నాగసంతోష , బుసా ్స చైతన్య, గుండా జనార్దన్, అనమోలు సతీష్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## నెమలికి అయ్యప్ప మాలాధారుల పాదయాత్ర



**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 21**

మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన అయ్యప్ప మాలాధారులు శుక్రవారం నెమలి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేసారు. గ్రామంలోని అయ ్యప్పస్వామి దేవాలయం నుండి ఆ ంధ్రప్రదేశ్ రాష్టంలోని ప్రఖ్యాతిగాంచిన శ్రీకృష్ణ దేవాలయం నెమలికి 11 మంది అయ్యప్ప మాలదారులు పాదయాత్ర చేపట్టగా అన్నం కోటరెడ్డి పాదయాత్రను ప్రారంభించారు. నెమలి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గుర్రాల రమణారెడ్డి, అన్నం వెంకటేశ్వరరెడ్డి, ఐలూరి భిక్షం రెడ్డి, జంపాల రమణ, సురం మంగమ్మ, వెంకటకృష్ణ, తిరుమలరావు , సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమం నిర్వహించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం శుక్రవారం బూర్గంపహాడ్ మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో అను నిత్యం ప్రజల కోరకు కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి సారపాక పంచాయతీ పరిధిలో గాంధీనగర్‌లోని విజయనగరం కాలనీ పలు కాలనీలలో పర్యటించి రోడ్లు సమస్య, త్రాగు నీటి సమస్య, డ్రైనేజి సమస్యలు, కరెంట్ స్తంభాల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా స్థానిక ఈఓతో మాట్లాడి పనులను పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీను, మండల ప్రెసిడెంట్ రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల మహిళా అధ్యక్షురాలు లలిత, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, టౌన్



వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి ఏసోబు, పినపాక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము, లక్ష్మి చైతన్యరెడ్డి, సారపాక టౌన్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, యూత్ ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, కరి కోటేశ్వరరావు, కరి నాగ, చుక్కపల్లి బాలాజీ, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, బిట్ర సాయి బాబా, కౌలూరి వీరయ్య, సూదిపాక ఈశ్వరరావు, పంగి సురేష్, అరుణ్ ప్రసాద్, మణికంఠ, భూక్య కృష్ణ, ధారా నరసింహారావు, లక్ష్మణ్, రాయల నరేంద్ర, మిల్లర్ సురేష్, నాగ్ రవి, జినుగు దాసు, గొడ్ల రాజు, రంజిత్, సుబ్బారావు, కోట ప్రభాకర్, కోట దుర్గ, భూక్య సురేష్, బర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేసన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:





తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. కొత్తగూడెంలోని డీఆర్‌డీవో కార్యాలయంలో టీజీవోస్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా షేక్ ఖాజామియా ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు. నూతన కార్యవర్గంలో టీజీవోస్ జిల్లా అధ్యక్షుడిగా సంగం వెంకటపుల్లయ్య, జిల్లా కార్యదర్శిగా విజయకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్, దస్రు, కస్తాల వెంకటేశ్వరరావు, డాక్టర్ రమేష్, శ్రీనివాసరావు, కనకదుర్గ, నరేందర్‌రెడ్డి, మరియన్న, గనియా, సులోచనారాణిలతో కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు అమరనేని రామారావు, మాజీ జిల్లా కార్యదర్శి సైదులు, టీజీఓస్ నాయకులు ఎన్‌వీ కృష్ణారావు, వేలాద్రి, వెంకటేశ్వరరావు, అబ్రహాం, భద్రయ్య, వెంకటేష్, రాంప్రసాద్, ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

చెన్నారావుపేటకు చెందిన గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు హంస వీరేంద్రనాద్‌ను మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరేంద్రనాద్ అనారోగ్యంతో బాదపడుతుండగా విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. కందిగడ్డతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ రవీందర్ తాత మేగ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆరు నెలల సమస్యను గంటలో పరిష్కరించిన ఎస్ఐ

ఖానాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గత ఆరు నెలలుగా మహిళా సంఘాల సభ్యులు డబ్బులు వాడుకొని తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సభ్యులను ఇబ్బంది పెడుతుండటం సమంజసం కాదని సీఏను మందలించారు. గ్రామ పెద్దల సమక్షంలో సంఘ సభ్యులకు ఇవ్వాల్సిన డబ్బులను లిఖిత పూర్వకంగా రాసివ్వాలని సూచించడంతో మహిళా సంఘాల సభ్యులకు జనవరి 20లోగా సంఘ సభ్యులకు ఇవ్వాల్సిన 13లక్షల రూపాయలను ఇస్తానని లిఖిత పూర వ్వకంగా రాసివ్వడంతో మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు శాంతించి తమ సమస్యలను పరిష్కరించిన ఎస్ఐకి పలువురు

## ప్రజలు చైతన్యవంతులు కావాలి




చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న వివక్షత ఇతర దురాచారాలు, వేదింపులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చేయాలని వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపిపి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా చెందుతున్న నేటి రోజుల్లో దానికి అనుగుణంగానే నేరాలు పెరుగుతున్నాయన్నారు. మారకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతో మంది విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. అంతేగాక జల్సాలకు ఇతర అసాంఘీక కార్యక్రమాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు. దీనిపై అంగన్‌వాడి టీచర్లు తమవంతు బాధ్యతగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, సూపర్‌వైజర్లు వాసంతి, రాద, కోఆర్డినేటర్ సురేష్, శ్రావ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ నార్లపురం రాజారామ్ నిర్వహించారు. విద్యార్థులకు ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం పోలీసు అమరవీరుల సంస్మరణ అన్ని వర్గాల ప్రజలచే మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్‌లను నియమించాలని పివైఎల్ ధర్నా




నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అవసరమైన డాక్టర్‌లను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తూ పివైఎల్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం స్దానిక ప్రభుత్వ హస్పిటల్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు. హస్పిటల్‌లో నలుగురు డాక్టర్‌లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్క డాక్టర్ మాత్రమే ఉండటం వలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేసారు. జిల్లా వైద్యశాఖ ఉన్నాతాధికారులు వెంటనే స్పందించి హస్పిటల్‌లో తగిన వసతులను, డాక్టర్‌లను, సెకండ్ ఏఎన్ఎంలను నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు గొర్రెపాటి రమేష్, కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, నాయకులు పేరాల శ్రీకాంత్, దారమల్ల శంకర్, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, చాపల కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

## చేప పిల్లలు పంపిణీ



ముదిగొండ,అక్టోబర్ 21, ప్రభాతవార్త :

ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా చేప పిల్లలు శుక్రవారం పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేప పిల్లలను ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మత్స్యకారుల సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం మండలంలోని 14మత్స్య సొసైటీ సంఘాలకు గాను, 23 చెరువులకు, 10.29 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎంపీపీ హరిప్రసాద్ మాట్లాడుతూ.... ప్రభుత్వంమత్స్యకారులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని చేపల పెంపకంలోఆర్దికంగా అభివృద్ధి సాధించేలా మత్స్య సొసైటీ సంఘాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి ఆంజనేయస్వామి, ఎంపడీవో శ్రీనివాసరావు, ఏంపీవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో బాదిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం చెక్కులు పంపిణి చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన పలువురు వివిధ వ్యాధులతో బాదపడి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పీ.సుగుణ, బండి ఉపేందర్, రజిత తదితరులకు సీఎం రిలీఫ్‌ఫండ్ క్రింద మంజూరి అయిన చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి అందించారు. అలాగే నూతన మండల కన్వీనర్‌గా ఎన్నికైన వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డితో పాటు జోజిపేట నారాయణతండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసిన సర్పంచ్ అంద్ర విజయ బాలజోజి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, కోనాపురం ఎంపిటిసిలు గుండాల మహేందర్, దారావత్ శ్రీను, వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష

### -డిసెంబర్ 31లోగా పనులను పూర్తి చేయాలి
### - రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**
పనులు దక్కించుకుని పని చేయని వారిపై కఠినంగా ఉండాలని, మిగిలి ఉన్న పనులపై దృష్టి పెట్టాలని, కొత్తవి, పాతవి పనులన్నీ డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గోళ్ళపాడు ఆధునీకరణ, చానల్‌పై చేపట్టిన సుందరీకరణ పనులు,పబ్లిక్ టాయిలెట్స్, వైకుంఠ ధామాలు, వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లు తదితర పనులపై మున్సిపల్ అధికారులతో శుక్రవారం మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుడా, ఎల్ఆర్ఎస్, ఎంజిఎఫ్ ఫండ్స్ ద్వారా కొనసాగుతున్న పాత పనులు, ఇటీవలే శంకుస్థాపన చేసిన కొత్త పనులన్నిటిపై మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేయాలని, కొనసాగుతున్న అన్ని పనులపై ప్రతి వారం సమీక్ష చేయాని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఖమ్మం నగరాన్ని ఇప్పటికే అద్భుతంగా సుందరీకరించామని, ఇప్పుడు మిగిలి ఉన్న అభివృద్ధి, కొనసాగుతున్న అభివృద్ధిపనులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పేదలు, ప్రజల నివాస ప్రాంతాల్లో అవసరమైన చోట విడిఎఫ్ రోడ్లను వేసేందుకు పరిశీలించాలన్నారు రూ. 20 లక్షలకు మించకుండా కిలో మీటర్ అంచనాలకు కాకుండా స్క్వేర్ మీటర్‌ల ప్రాతిపదికన విడిఎఫ్ రోడ్లను వేసేందుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఖమ్మం నగరంలో 9.6 కిలో మీటర్ల రోడ్లు, 40 కిలో మీటర్ల మేర సిసి డ్రైన్స్ మంజూరు చేసుకున్నామని అన్నారు. మొత్తం 60 డివిజన్ల పరిధిలో 31 డివిజన్‌లలో డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశామని, మిగిలిన 29 డివిజన్లలో కూడా శంకుస్థాపనలకు తగు ఏర్పాట్లు చేయాలని, మొత్త పనులన్ని పూర్తి స్థాయిలో ముగించాలన్నారు. తక్కువ ఖర్చుతో అయ్యే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఖమ్మంలో నిర్మితమవుతున్న ఆరు పార్కులు, రెండు వైకుంఠ దామాలు, విడివోస్ కాలనీ, ఖానాపురం వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. మధిరలో నవంబర్ చివరి వారంలో మంత్రి కేటీఆర్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తారని, అప్పుడే ఖమ్మంలో కూడా పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఖమ్మం నగరంలోని కొన్ని చోట్ల ఇంకా గృహాల నుండి వెలువడే చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్నారని, గృహ యజమానులు ఇంట్లో ఉత్పన్నమయ్యే చెత్తను విధిగా మున్సిపల్ ఆటో వారికే అందివ్వాలని సూచించారు. నగరంలో పందులు, కుక్కలు కోతుల బెడద విపరీతంగా ఉందని ప్రజల నుండి అధిక సంఖ్యలో ఫిర్యాదు వస్తున్నాయని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్,ఎంఈ కృష్ణలాల్, డిఇలు రంగారావు, స్వరూపరాణి,ధరణి,శ్రీనివాస్,ఏఇ నవ్యజ్యోతి ఉన్నారు.



## అడవుల సంరక్షణ చాలా ముఖ్యం

### - జిల్లా కలెక్టర్ అనుదీప్

**కొత్తగూడెం, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**
పోడు భూముల సర్వే ప్రక్రియ నిర్వహణతో పాటు అడవుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి పోడు భ్రూముల సర్వే ప్రక్రియ, నూతనంగా అడవుల నరికివేత నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ, పోలీస్, అటవీ, పంచాయతీరాజ్, సర్పంచ్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే ప్రక్రియ ప్రారంభంలో మంచిగా జరిగినప్పటికీ రానురాను చాలా నెమ్మదిగా జరుగుతోందని, వేగవంతం చేయాలన్నారు. పోడుభూముల సర్వే ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు సహకరించాలని, 332 గ్రామ పంచాయతీల్లో పోడు భూముల సర్వే నిర్వహణకు అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులతో టీములు వేసినట్లు చెప్పారు. పోడు సర్వేతో పాటు అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అడవుల సంరక్షణలో సర్పంచ్‌ల బాధ్యత చాలా ప్రధానమైందని అన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, అటవీ అధికారులు అడవుల సంరక్షణకు కార్యాచరణ తయారు చేయాలని, నూతనంగా అడవులు నరికివేతకు పాల్పడిన వ్యక్తులకు ప్రభుత్వ పరంగా లభించే అన్ని పథకాలను రద్దు చేయడం జరుగుతుందని, కొట్టిన చెట్లకు సంబంధించి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అటవీ అధికారి రంజిత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజ్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీవోలు, అటవీ అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## నందీశ్వర ఆలయ రహదారిని శుభ్రపరిచిన పంచాయతీ సిబ్బంది

### వార్త కథనానికి స్పందన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామంలో ప్రాచీణ దేవాలయమైన నందీశ్వర ఆలయానికి వెళ్ళే రహదారిని దుమ్ముగూడెం పంచాయతీ సిబ్బంది శుక్రవారం శుభ్రం చేశారు. 20వ తేదీన నందులరేవుకు దారి చూపించరూ అనే శీర్షికన వార్త పత్రికలో వచ్చిన కథనానికి దుమ్ముగూడెం పంచా యతీ అధికారులు స్పందించారు. కార్తీక మాసం ప్రవేశిస్తున్న తరుణంలో ఎంతో మంది భక్తులు దుమ్ముగూడెం గ్రామ ంలో గోదావరి నదీ ఒడ్డున ఉన్న నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ిస్తుంటారు. గత కొంతకాలంగా నందీశ్వర ఆలయానికి వెళ్లే రహదారి విథిలా వస్థకు చేరుకుంది. దీంతో దుమ్ముగూడెం మంపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్, కార్యదర్శి సందీప్‌లు గోదావరికి వెళ్ళే రహదారిధికి ఇరువైపు జిబ్బిమొక్కలను, చెట్లను ఇఇబ్బంతితో తొలంగించారు. గోదావరి పుణ్యస్నానా లకు వెళ్ళుటకు రహదారి బురదమ యంగా ఉండడంతో రహదారిపై మరమ్మ తులు నిర్వహి ంచారు. అలాగే తెల్లవారు జామును పుణ్యస్నానాలకు వెళ్ళే భక్తులకు వెలుతురు ఉండేలా వీధిలైట్లను కూడా పునఃనిర్మించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి





### - జిల్లా పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం
### - నివాళులర్పించిన జిల్లా ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**
విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేసిన స్మృతిపరేడ్‌కు ఆయన హాజరయ్యారు. పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయుధ దళాల వద్ద గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత పుస్తక్‌టోలి పరేడ్ ద్వారా విధులు నిర్వర్తిస్తూ ముష్కరుల దాడిలో ఈ ఏడాది కాలంలో అమరులైన వీర జవాన్ల పేర్లతో కూడిన పుస్తకాన్ని ఎస్పీ అందజేశారు. అనంతరం ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ఈ ఏడాది దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ దేశ ప్రజల రక్షణకై విధులు నిర్వర్తిస్తూ దేశ వ్యాప్తంగా అశువులు బాసిన 264 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 1959 అక్టోబర్21వ తేదీన సీఆర్‌పీఎఫ్ బలగాలకు చెందిన ఎస్సై కరంసింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హాట్‌స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా సైన్యం వారిపై దొంగదాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతీ ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లబాయి పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ వరకు జాతీయ ఐక్యత దినోత్సవం వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పమాలలను సమర్పించి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడలను ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, ఏఎస్పీ అక్షాంశ్ యాదవ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరామ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు స్వామి, రాజు, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




## స్కానింగ్ సెంటర్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యశాఖ అధికారులు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాద్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.దయానంద స్వామి అదేశాల మేరకు శుక్రవారం ఫైజ్ మెయిద్దీన్ బృందం భద్రాచలంలోని పలు స్కానింగ్ సెంటర్‌లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కానింగ్ నిర్వహించే యాజమాన్యానికి ఎఫ్ ఫాం ఎలా ఫిల్ చేసి ఆన్లైన్‌లో పొందుపరచలో అనే విషయలను తెలిపారు. ఎఫ్ ఫాంను ఆడిడ్ చేశారు. భద్రాచలంలోని పద్మావతి డయాగ్నాస్టిక్స్, కెజెలిస్టర్, జాబిల్లి హాస్పిటల్, శ్రీసురక్ష హాస్పిటల్, నీలా నర్సింగ్ హోమ్‌లను సందర్శించి పీసీఈపీఎన్‌డిటీ ఏసీటీ-1094 ప్రకారం వారికి అర్హతలు ఉన్నాయా, లేవా, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌లు అప్లై చేసినవేనా లేదా ఏమైనా మార్చారా అని తనిఖీలు నిర్వహించారు. పీసీ అండ్ పీఎన్‌డిటీ ఎక్స్ట్రా ప్రకారం గర్భస్థపూర్వలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్ట పరమైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినెల గర్భిణీ స్త్రీలకు నిర్వహించే వివరాలను శ్రీఫ్ ఫాంలో పొందుపరిచి, 5వ తారీఖులోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ టి.విజయ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీసీ క్లాస్‌ను సందర్శించిన డీఈవో

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**
పట్టణంలోని రామవరం హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 2 ఇంక్లైన్ పాఠశాలలో మద్యాహ్నం పూట నిర్వహించిన టీసీ క్లాస్‌ను డీఈవో సోమశేఖరశర్మ ఆకస్మికంగా సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పాటశాలలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ఏ విధంగా అమలవుతుందో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పట్టణంలోని పాఠశాలలను సందర్శిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారులు నాగరాజశేఖర్, సతీష్‌కుమార్, సైదులు పాల్గొన్నారు.